


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 27 మే 2025 | 13 పేజీలు


## సౌర విద్యుత్‌ను ప్రోత్సహించే బృహత్తర పథకం
# పిఎం కుసుమ్

- సహకార సంఘాల ద్వారా 3వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం 2లో
- ఐదు సహకార సంఘాల్లో ప్రతిష్టాత్మకంగా సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఒప్పందం
- ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

సూర్య మంథని



## చందుర్తిలో మహిళ
# దారుణ హత్య

- గ్రామంలో ఉద్రిక్త వాతావరణం

లొంగిపోయిన నిందితుడు

సూర్య చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో మహిళ దారుణ హత్యకు గురయ్యింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లు మల్లవ్వ (60) అనే మహిళ పొలం వద్ద నుండి పని ముగించుకొని తిరిగి వస్తుండగా ప్రధాన రహదారి అయిన పెద్దమ్మ ఆలయం(మిగతా 2లో)







## రాజన్న ఆలయంలో
# భక్తుల రద్దీ

సూర్య, వేములవాడ

వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఉదయాన్నే ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. స్వామి వారిని 55,776మంది భక్తులు దర్శించు కున్నారని ఈవో వినోద్ గారు తెలిపారు. సమ్మర్ హాలిడేస్ నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు.

## గోపాల్ రావుపేటలో “ఇష్టారాజ్యం”గా
# వాహనాల పార్కింగ్

- తరచూ ప్రమాదాలు జరుగుతున్న వైనం
- పట్టించుకోని గ్రామ “ప్రత్యేక అధికారులు పోలీసులు”

సూర్య రామడుగు

రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో వాణిజ్య వ్యాపార కేంద్రానికి పెట్టింది పేరు. కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి రామడుగు మండలం గోపాల్ రావు పేట మీదుగా జగిత్యాల జిల్లా పెగడపల్లి గొల్లపల్లి పెద్దపల్లి జిల్లాధర్మారం మండలాల వరకు ప్రధాన రహదారిపై ప్రతినిత్యం వందలాది వాహనాలు ఈ రహదారి పైన ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు ప్రయాణి స్తుంటారు. వీటితోపాటు గుండి గోపాల రావుపేట గ్రామాలలో మూడు ప్రైవేట్ విద్యా సంస్థలు (మిగతా 2లో)






## అధిక ధరలకు యూరియా
# అమ్మితే కఠిన చర్యలు

- లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మరాదు
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

డీలర్లు అధిక ధరలకు యూరియా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హెచ్చరించారు. సోమవారం సమీకృత కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో విత్తన, ఎరువుల డీలర్ ల సమావేశం లో జగిత్యాల జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో కచ్చితంగా బిల్లు తీసుకోవాలి. విత్తనాల అమ్మక (మిగతా 2లో)



# సౌర విద్యుత్‌ను ప్రోత్సహించే బృహత్తర పథకం పిఎం కుసుమ్

**సూర్య మంథని**

సౌర విద్యుత్ ను ప్రోత్సహించే బృహత్తర పథకమే పిఎం కుసుమ్ అని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం పిఎం కుసుమ్ ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు గ్రామంలో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్రాజెక్ట్ ఎంవోయి కుదుర్చుకున్న సందర్భంగా మంథని సహకార సంఘంలో సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఐటి, పరిశ్రమలు, శాసన సభవ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నాప్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, కెడిసిసీ బ్యాంక్ జిల్లా సిఈఓ సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పీడిసి సెల్ ఇన్చార్జ్ సత్యనారాయణ,మంథని ఆర్డిఓ కె.సురేష్, ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్ ఈ తోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా విద్యుత్ ఉత్పాదన చేయడంతో పాటు రైతులు తమ విద్యుత్ అవసరాలను తీర్చుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని, అప్పన్నపేట, కాల్వశ్రీరాంపూర్, నందిమేడారం సహకార సంఘాల ద్వారా రూ.3కోట్లతో వ్యయం తో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టులకు నాబార్డు, కెడిసిసి బ్యాంక్ రుణం మంజూరుకు ముందుకు రావడం గర్వనీయమని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలు, సహకార సంఘాల ద్వారా విద్యుత్ ఉత్పాదన చేసి ఆదాయ వనరులను పెంపొందించడానికి సోలార్ ప్రాజెక్ట్ ఎంతగానో ఉపయోగతుందని అన్నారు. కరీంనగర్ జిల్లా సహకార బ్యాంకు ద్వారా 7300 కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయని



ఇది మామూలు విషయం కాదని అన్నారు. కరీంనగర్ జిల్లా బ్యాంకు వరుసగా 8 సార్లు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు రావడం కొండూరి రవీందర్ రావు, జిల్లా బ్యాంక్ సీఈఓ సత్యనారాయణరావులకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. నాప్ స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ, సోలార్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పాదన చేయడం ద్వారా సంవత్సరానికి రూ.50లక్షల ఆదాయం సమకూరుతుందని అన్నారు. సహకార సంఘాలు వరి ధాన్యం కేంద్రాలను నిర్వహించకముందు సంఘాల పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో ఆనాడు పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేసి కేంద్రాల బాధ్యతను సంఘాలకు అప్పగించడంతో పాటు గ్రామగ్రామన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో సంఘాలు చాలా మెరుగుపడ్డాయని అన్నారు. ఈసారి 55లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టులకు నాబార్డు నిధులు మంజూరు చేయడానికి ముందుకు వచ్చిందని, ఇందుకు కావాల్సిన స్థల సేకరణ జరిపి సంఘాలకు కేటాయించడం జరిగిందని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రూ.3కోట్లతో ఏర్పాటు చేయబోయే సోలార్ ప్రాజెక్టును మంథని సహకార సంఘానికి కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా బ్యాంక్ అధ్యక్షుడు కొండూరి రవీందర్ రావు, సిఈఓ సత్యనారాయణలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ ప్రాజెక్టులను సంఘాలకు కేటాయించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రజాప్రభుత్వంలో రైతులకు 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500బోనస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా అమలు చేయడం జరిగిందని అన్నారు. సహకార సంఘం చరిత్రలోనే ఈ రబీ సీజన్లో 4లక్షల క్వింటాళ్ల ధాన్యం సంఘం ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని ప్రకటించారు. ముందుగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబు, కొండూరి రవీందర్ రావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, కెడిసిసిబి సిఈఓ సత్యనారాయణ, జిల్లా సహకార అధికారి శ్రీమాలకు పుష్పగుచ్చం ఇచ్చి సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి , కొత్త శ్రీనివాస్, ఉడుత మాధవి- పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయకుమార్, ఆర్డీఓ కె.సురేష్, తహాశీల్దార్ కుమారస్వామి,టిజిఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు తొట్ల తిరుపతి యాదవ్, పేరవేన లింగయ్య, మూల సరోజన, కొమ్మిడి స్వరూప్, గుండా పాపారావు, పెంటరి రాజు, వొడ్నాల శ్రీనివాస్,శ్రీపతి బానయ్య, వికే.రవి, కెడిసిసి బ్యాంక్ డీజీఎం బ్రహ్మానందం, ఎజిఎం లొకె రాజశేఖర్, మేనేజర్ ఉదయశ్రీ, డిఈ దిలీప్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, పలువురు నాయకులు, కెడిసిసి బ్యాంక్, సంఘ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

# చందుర్తిలో మహిళ దారుణహత్య

(మొదటి పేజి తరువాయి)

వద్ద విచక్షణ రహితంగా కత్తితో పొడిచి హతమార్చినారు. నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు.ఈ హత్యను చూసి గ్రామ ప్రజలు పోలీసులకు సమాచారం అందించడంతో సమాచారం తెలుసుకున్న సీఐ ఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. వృద్ధురాలు హత్యతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# వీణవంకలో వైభవంగా బీరన్న బోనాల వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. గొల్ల కురుమ కులస్తులు, మహిళలు బోనాలతో రాగా బీరప్ప పూజారుల డప్పుచప్పుళ్ళతో ర్యాలీగా వచ్చారు. ఈ కార్యక్రమంలో బీరన్న పూజారులు గొర్రె పిల్లను నోటితో కొరికి బోనాల చుట్టూ తిరిగే కార్యక్రమంను జనం ఎంతో ఆసక్తిగా చూశారు. అనంతరం బోనాలతో దేవాలయానికి చేరుకొని నైవేద్యం పెట్టి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భూదాత పాడి సాయినాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వీరిని కుల పెద్దలు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీరన్న బోనాలను నిర్వహించడం వల్ల గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండడంతో పాటు పాడిపంటలతో రైతులు ఆనందంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని అన్నారు. అనంతరం కామరతి బీరప్ప కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ నీల మొండయ్య, వైస్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, మాజీ సర్పంచులు ఐలయ్య యాదవ్, నీల కుమారస్వామి, కుల పెద్దలు నీల కుమార్, మర్రి రవీందర్, దాడ సమ్మయ్య, గెల్లు సమ్మయ్య, ముష్క ఐలయ్య, తొట్ల మల్లయ్య, దాడ శ్రీనివాస్, సదయ్య, ఎల్లయ్య, రాయమల్లు, ఓదెలు, రాజయ్య, కొమురయ్య, సదయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# స్టేడియంలో వరద నీరు రాకుండా చర్యలు చేపట్టిన అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమ దేవి స్టేడియంలో సోమవారం సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ వరద నీరు రాకుండా నివారణ చర్యలు చేపట్టారు. ఈ నెల 25వ తేదీన స్టేడియం లోకి వరద నీరు...నడిచేది....ఆడేది ఎలా? అనే సూర్య కథనానికి అధికారులు స్పందించారు. ఆర్జీ-3 ఇంచార్జి జిఎం కొలిపాక నాగేశ్వరరావు, సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభం అయ్యాయి. వాలీబాల్ కోర్టు దగ్గర నీరు రాకుండా జెసిబి తో కందకాలు తవ్వించారు. ట్రాక్ పై నీరు చేరకుండా ట్రాక్ పక్క నుండి ట్రెంచ్ నిర్మిస్తున్నామని సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ తెలిపారు.

**సూర్య ఎఫెక్ట్**

# బిఆర్ఎస్ నాయకుల పై లాఠీ చార్జ్ హేయమైన చర్య

- కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారు...
- కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారని,సిరిసిల్లలో ఉన్న కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ఎమ్మెల్యే కార్యాలయం కాదని,అది కేవలం ఎమ్మెల్యే కోసం నిర్మించుకున్న గృహమేనని అన్నారు. శాసనసభ్యులు నిర్మించుకున్న ఇంటిలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఎలా పెడతారని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

# అధిక ధరలకు యూరియా అమ్మితే కఠిన చర్యలు

(మొదటి పేజి తరువాయి)



ధర ఎప్పటికీ ఎం ఆర్ పి కంటే ఎక్కువ ఉండకూడదు. విత్తనాల గడువు తేదీని తప్పకుండా పరిశీలించాలి అన్నారు.లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మకూడదు. బీటీ-3 కాటన్ విత్తనాలు, లూస్ విత్తనాలు, నకిలీ విత్తనాలు, గడువు తీరిన విత్తనాల అమ్మకాలు పూర్తిగా నిషిద్ధం అన్నారు. ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. విత్తన డీలర్లు తగిన రికార్డులు నిర్వహించాలి. ప్రతి మండలంలో విత్తన టాస్క్ ఫోర్స్ ఉండి, వీటిలో మండల వ్యవసాయ అధికారి ఉప ఇన్‌స్పెక్టర్ లు ఉంటారు. ఈ టాస్క్ ఫోర్స్‌లు అన్ని విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేస్తాయి అని వివరించారు.విత్తనాల సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకుడు లేదా జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలి అని సూచించారు. ఎరువులు కేవలం ఈ-పాస్ ద్వారానే అమ్మాలి. యూరియా ఎంఆర్పి కంటే ఎక్కువ ధరకు అమ్మితే తీవ్ర చర్యలు తీసుకోబడతాయి. ఈ పాస్ డేటా గ్రౌండ్ బ్యాలెన్స్ సరియైనవిగా ఉండాలి. యూరియా పంపిణీ కేవలం రైతుల ఆధార్ కార్డ్ ఆధారంగా చేయాలి అని ఆదేశించారు. ఎరువులపై ఏవైనా సమస్యలు ఉన్నా, రైతులు మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకుడు జిల్లా వ్యవసాయ అధికారిని సంప్రదించాలి అన్నారు.

## గోపాల్ రావుపేటలో "ఇష్టారాజ్యం"గా

# వాహనాల పార్కింగ్

(మొదటి పేజి తరువాయి)

రెండు ప్రభుత్వ జెడ్పి ఉన్నత పాఠశాలలో ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల ఉండడంతో సుమారు ఐదు నుండి 6 వేల మంది విద్యార్థులు ప్రతినిత్యం పరిసర గ్రామాల నుండి చదువుకునేందుకు ఈ గ్రామానికి వస్తుంటారు. దీంతోపాటు చొప్పదండి గంగాధర పెగడపల్లి రామడుగు మండలాల్లోని సుమారు 40 గ్రామాల రైతులు వాణిజ్య వ్యాపార పరంగా గోపాలరావుపేటకి వస్తుంటారు. ఈ గ్రామంలో మూడు ప్రధాన బ్యాంకులు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మార్కెట్ యార్డు తో పాటు రెండు ప్రైవేటు ఆసుపత్రులు సుమారు పదిమంది ఆర్ఎంపీలు ప్రైవేట్ మెడికల్ షాపులు ఫర్టిలైజర్స్ దుకాణాలు మూడు పెట్రోల్ బంకులు 5 ప్రైవేట్ కిరాణా మాల్స్ తో పాటు ఇంకా వాణిజ్యపరంగా చాలా రకాల షాపులు నిర్వహిస్తున్నారు.. పరిసర గ్రామాల కనీస అవసరాల కోసం ప్రతినిత్యం గోపాలరావు పేటకు వేలాదిమంది వాహనాల ద్వారా వస్తుంటారు.. దీంతో ప్రధాన రహదారి ప్రక్కనే బ్యాంకులు వాణిజ్య దుకాణాలు ఉండడంతో అవసరాల కోసం వచ్చే ప్రజలు స్థలం సరిపోక ప్రధాన రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు.. దీంతో ప్రధాన రహదారి వెంట వెళ్లే బస్సులు లారీలు ప్రధాన రోడ్డుపైనే వెళ్లలేని పరిస్థితి దాపురించింది.. దీంతో గతంలో చాలాసార్లు ప్రమాదాలు జరిగి గాయాల పాలైన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి.. ఈ చిత్రం చూడండి.. ఇది ఎక్కడో కాదు.. బస్టాండ్ చౌరస్తాలోని వడ్ల ధాన్యంతో వెళుతున్న లారీ కనీసం ప్రధాన రోడ్డుపైన వెళ్ళలేని పరిస్థితి తయారైంది. దీనికి అంతటికి కారణం ప్రధాన రహదారిపైనే వాహనాలు నిలిపి ఉండడంవల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.. వాహనదారులు ఇష్టం వచ్చిన రీతిలో పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు మొత్తుకుంటున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి కార్యదర్శి మండల పోలీసులు కనీసం పట్టించుకోవడంలేదని ప్రయాణికులు ప్రజలు వాపోతున్నారు. మరి ఇప్పటికైనా పోలీసులు అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయంపై దాడి హేయమైనచర్య

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి హేయనీయమని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గుండాలు దాడికి పాల్పడితే వారిని అడ్డుకున్న బిఆర్ఎస్ శ్రేణులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు.పోలీసులను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలన చేస్తోందని ధ్వజమెత్తారు.ప్రజా పాలనా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రౌడీ పాలన చేస్తుందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజల్లో ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు.ప్రజల నుండి బిఆర్ఎస్ కు విశేష ఆదరణ లభిస్తోంది.దీన్ని ఓర్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు తెరలేపిందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ గుండాలు దాడులు చేస్తున్న పోలీసులు దాడిని



అపాల్సింది పోయి టిఆర్ఎస్ శ్రేణులపై లాఠీఛార్జ్ చేశారన్నారు. ప్రజలచే ఐదుసార్లు చిత్కరింపబడిన కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గంలో గుండాలను పెంచి పోషిస్తూ టిఆర్ఎస్ నాయకులపై దాడులు జరిపిస్తున్నాడని ఆరోపించారు.మాది ప్రజా పాలన అని చెప్పుకుంటూ ప్రజాస్వామ్యాన్ని నిట్టనిలువున కాంగ్రెస్ పార్టీ ఖూనీ చేస్తుందన్నారు.10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ పూర్తి ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలాగా వ్యవహరించి ఉంటే కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై తిరిగేవారే కాదని,నేడు అధికారంలోకి వచ్చేవారే కారని గుర్తు చేశారు.బిఆర్ఎస్ నేతల మంచితనాన్ని చేతగాని తనంగా భావిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులు రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేతగాక..ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నేతలపై,శ్రేణులపై దాడులు చేయాలని చూస్తే సహించేది లేదని పేర్కొన్నారు.అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతూ మా సహనాన్ని పరీక్షించొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తు తొందరలోనే కాంగ్రెస్ పార్టీ ని రాజకీయాల నుండి డైవర్షన్ చేసి శాశ్వత విరామం కల్పిస్తారని తోట ఆగయ్య, జిందం చక్రపాణి ఘాటుగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నాస్కప్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చీటీ నరసింహారావు,బొల్లి రామ్మోహన్,సెస్ చైర్మన్ రామారావు,న్యాలకొండ రాఘవరెడ్డి,తిరుపతి రెడ్డి,కృష్ణ హరి,సుభాష్,రాజన్న,మాట్ల మధు, సబ్బని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడి తగదు

**- ఇల్లంతకుంట మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్**

**సూర్య. ఇల్లంతకుంట.**

సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పైకి దాడికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను అడ్డుకోకుండా,అక్కడ అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకుల పై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కాంగ్రెస్ నాయకులను సూటిగా అడుగుతున్న గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కరోజైనా సీఎం కేసీఆర్ ఫోటో పెట్టారా అని ప్రశ్నించారు.నేడు మంత్రులుగా ఉన్నవారు, నాడు ప్రతిపక్షంలో ఉన్న బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క లాంటివారు నాడు నాటి సీఎం కేసీఆర్ ఫోటో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో పెట్టారా అని అన్నారు.కేసీఆర్ ఫోటో పెట్టాలని నాడు బిఆర్ఎస్ నాయకులు ఏమన్నా దాడులు చేశారా,ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వారి కార్యాలయంలో అధికార పార్టీకి సంబంధించిన ముఖ్యమంత్రుల ఫోటోలు పెట్టాలని రూల్స్ బుక్



లు ఏమన్నా ఉన్నాయా చూపాలని డిమాండ్ చేశారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోలను ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన కాంగ్రెస్ గాని మిగతా పార్టీ నాయకులు వారి కార్యాలయంలో,ఎంపీ క్వార్టర్సులలో పెట్టుకుంటున్నారా అని అన్నారు. ఇప్పటికి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పాలనాపై దృష్టి పెట్టాలన్నారు.కాంగ్రెస్ నాయకులు ఇటువంటి చిల్లర పనులు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయని అన్నారు.

## కేజీ పీజీ జడ్పీ హెచ్ ఎస్ లో...నెల రోజుల వేసవి శిబిరం ముగింపు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాలయంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నెల రోజుల వేసవి శిబిరం ముగింపు సోమవారం నిర్వహించారు.నెల రోజుల పాటు జరిగిన వేసవి శిబిరంలో విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ఫండమెంటల్స్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్, ప్రాథమిక కోడింగ్ పైనా ఉచిత తరగతులు నిర్వహించటం జరిగింది. ఈ వేసవి క్యాంపులో దాదాపు 100 పైనా విద్యార్థిని విద్యార్థులు హాజరై వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ముగింపు కార్యక్రమములో విద్యార్థిని విద్యార్థులకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మాదేవి హాజరై విద్యార్థిని విద్యార్థులు చేసిన , మైక్రోసాఫ్ట్ ఆఫీస్ కి సంబందించిన ప్రాజెక్టను, కోడింగ్ ప్రాజెక్టు లను పరిశీలించి విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యా యుల చేతుల మీదుగా పార్టిసిపేట్ సర్టిఫికెట్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు రాజుగురు హిరేమత్, దురంగ్ బోసు మల్లిక్, ఎల్.మహేందర్, ఎస్.మహేష్, జి.జగన్ లు పాల్గొన్నారు.

## మురుగు నీరు చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

**- ప్రజావాణి లో కలెక్టర్ కు వినతి పత్రం అందజెసిన పార్థసారథి శర్మ**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలకేంద్రంలోని వేంకటాద్రి చెరువులోకి మురుగు నిరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారథి శర్మ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశాడు. దాదాపు 700 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయానికి సంబంధించిన వెంకటాద్రి చెరువు మురుగు నీరుతో కలుషితం కాకుండా చూడాలని , శ్రీరాముని నిత్య అభిషేకం కొరకు ప్రత్యేకంగా వేంకటాద్రి చెరువును నిర్మించారని, ప్రస్తుతం చెరువు మురుగు నీరు వెళ్లడంతో మురికి కూపంగా మారిందని వినతి పత్రంలో పేర్కొన్నాడు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో గ్రామంలోని మురుగు నీరు చెరువులోకి వెళ్తుందని, చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని , చెరువుకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరినట్లు రాచర్ల పార్థసారథి శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు ఆయన తెలిపారు.

## పండగల మొక్కలు నటుతున్న చిన్నారులు

**సూర్య బోయినపల్లి.**



జన్మదినం సందర్భంగా హరిత సేనలో భాగంగా మొక్కలు నాటిన బత్తిని విశ్వనాథ్ గౌడ్ వనిత కుమారుడు అభిరామ్..మాజీ రాజ్యసభ సభ్యులు జోగినీపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ వారి కుటుబ సభ్యుల తో బత్తిని వనిత, గీతిక పరుశురాం గౌడ్ శ్వేత,సాధన తో కలిసి ఇంటి ఆవరణలో మొక్కలు నాటిన చిన్నారి బత్తిని అభిరామ్ గౌడ్..

## ఆరు గ్యారెంటీలు అమలు అస్తవ్యస్తం

**- ముస్తాబాద్ భాజపా మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్**

**- స్పష్టత లేక ఇబ్బంది - 6 గ్యారంటీలు అమలు చేయాలి**

**సూర్యముస్తాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాయమాటలతో అధికారం లోకి వచ్చి 6 గ్యారంటీల పథకాన్ని పూర్తిగా అమలు చేయకపోగా కాలక్షేపం చేస్తున్నందని ముస్తాబాద్ భాజపా మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం రోజున లబ్ధిదారుల తో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చెప్పిన ఏ హామీలు నెరవేర్చ లేదని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేదా ప్రజలకు క్షమాపణ చెప్పి వెంటనే గద్దెదిగిపోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో BJYM జనర్ధన్, మెంగనీ మహేందర్, చిట్నేని శ్రీనివాస రావు, బాధా నరేష్ , వరి వెంకటేష్, ఎదూనూరి గోపీ,కోల కృష్ణా, చీకోటి మహేష్, పొన్నాల సత్యం రెడ్డి, బత్తుల గణేష్, శివ, దేవరాజు,మిస శంకర్, ఊరడి రాజు, మోహన్, బాల్ రెడ్డి, దిటి సత్తయ్య, రమేష్, మిస శ్రీను, మద్దికుంట రమేష్, అజయ్, పెంటం నరేష్, పరకాల వేణు, రఘు, ప్రశాంత్, పద్మ, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు..

## వైద్యానికి రూ. రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. సాయం అందించాలని శ్రీనివాస్ భార్య శంకరవ్వ కలెక్టర్ కు విన్నవించారు. దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించి, శ్రీనివాస్ వైద్యానికి రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. వైద్యానికి సహాయం అందించిన కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజకీయాలలో దాడులు తెలంగాణ సంస్కృతి కాదు

**- బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజా గౌడ్**

**సూర్యముస్తాబాద్**



జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కార్యాలయం దగ్గర దాడులను ఖండించిన బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజా గౌడ్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ ...దాడులు చేసుకోవడం హేయమైన చర్య, రాజకీయాల లో దాడులు చేసుకోవడం తెలంగాణ సంస్కృతి కాదు అని పేర్కొన్నారు. ఈ దాడులు చేసుకోవడం వల్ల ప్రజలకు ఎలాంటి సందేశం వెళుతుంది అని అన్నారు.ప్రజలలో రాజకీయ నాయకులు అంటే చులకన భావం కలుగుతుందని పేర్కొన్నారు.రాజకీయాలు నైతిక విలువల తో కూడినవి ఉండాలని హితవు పలికారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

# జగిత్యాల

మంగళవారం 27 మే 2025 4

## దేశం,ధర్మం కోసం పోరాడిన వారి చరిత్రను భావితరాలకు అందించాలి

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల కేంద్రంలోని లలితాంబా ఆలయంలో పుణ్యశ్లోక,లోకమాత,రాజమాత రాణి అహల్యబాయి హోల్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అహల్యబాయి జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అహల్యబాయి బాల్యం నుండే గొప్ప శివ భక్తురాలని,ఆమె భక్తికి మెచ్చి ఎనిమిదేళ్ల వయసులోనే ఇండోర్ రాజైన మల్హర్ రావు హోల్కర్ అహల్యబాయి తండ్రిని ఒప్పించి, తన కొడుకు అయిన ఖండేరావుతో వివాహం జరిపించారని అన్నారు.ఒక గొర్రెల కాపరి కుటుంబంలో పుట్టిన అహల్యబాయి పెళ్లి తర్వాత అనతికాలంలోనే భర్తను,మామను, కొడుకును కోల్పోయిన పట్టువదలని విక్రమార్కుడిలా ఇంతి ఒత్తి వటుడింతై అన్నట్లుగా రాజ్యాధికారం చేతబూని స్వయంగా 500 మంది మహిళలతో సైన్యం ఏర్పాటు చేసుకొని శత్రువులపై పోరాడి తన సంస్థానాన్ని సురక్షితంగా పాలించిన గొప్ప యోధురాలు అని అన్నారు.మొఘలుల చేత ధ్వంసం చేయబడ్డ దేవాలయలైనా కాశి,మధుర, అయోధ్య,పూరి జగన్నాథ్,శ్రీశైలం,వైద్యనాథ్, కేదారినాథ్,త్రయంభకేశ్వర్ లాంటి 157 దేవాలయాలను ధార్మికమైన దాత్రుత్వంతో సొంతడబ్బుతో పునరుద్ధరించి హిందుత్వం పట్ల, సనాతన ధర్మం పట్ల తనకున్న చిత్తశుద్ధిని



చాటుకున్నారని అన్నారు.అంతేకాకుండ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటక్ నుంచి కటక్ వరకు జీర్ణోద్ధరణకు గురైన వందలాది గుళ్లను పునర్నిర్మించారని,భక్తుల సౌకర్యార్థం ధర్మశాలలు నిర్మించారని,నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న ఆలయాలకు భక్తులు నడవడానికి వీలుగా రోడ్లను నిర్మించారని అన్నారు.ఇలాంటి చరిత్ర కలిగిన భారతదేశ రాణుల,రాజుల చరిత్రను భావితరాలకు తెలియనీయకుండా భారతీయ సనాతన ధర్మాన్ని మరుగున పడేసేందుకు స్వాతంత్ర్యనంతరం వరుసగా అయిదు పర్యాయాలు కాంగ్రెస్,కమ్యూనిస్ట్ భావజాలం ఉన్నవారిని విద్యా మంత్రులుగా చేసి భారతీయుల అసలైన చరిత్రను భ్రష్టు పట్టించిన అక్బర్,బాబర్,అలెగ్జాండర్ ల చరిత్రను మాత్రమే పాఠ్యపుస్తకాల్లో చేర్చి భారతీయ విద్యార్థుల మస్తకంలోకి పుస్తకం రూపంలో ప్రాథమిక దశనుండే విషం ఎక్కించారని, కానీ భారతీయ జీవన విధానం, సనాతన ధర్మాన్ని అంతం చేయలేకపోయారని,దానికి స్ఫూర్తి అహల్య బాయి లాంటి వారియొక్క కృషి, పట్టుదల,పరిపాలన విధానమే కారణం అని అన్నారు.నరేంద్ర మోదీ కూడ రాణి అహల్యబాయిని స్ఫూర్తిగా తీసుకొని అమెరికా,లండన్,సౌదీ,దుబాయ్ ఇతర దేశాలలో గుళ్ళు నిర్మించారని అదే స్ఫూర్తితో ఆపరేషన్ సిందూర్ పేరుతో సోఫియా ఖురేషి,వ్యోమిక సింగ్ లు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టికరిపించారని అన్నారు.రానున్న నూతన విద్యావిధానంలో భారతదేశ వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశాలుగా చేర్చి భావిత రాలకు భారతీయుల గొప్పతనాన్ని తెలియజెప్పా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎన్నో దేశాలు కాలగర్భంలో కలిసిపోయినా సనాతన ధర్మం ఇంకా బతికిఉండి ప్రపంచానికి దిశ నిర్దేశం చూపించే స్థాయిలో ఉందంటే దానికి మూల కారణం అర్హులకులేనని వారి సేవలు మరువలేనివని కొనియాడారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులను శాలువాలతో సత్కారించారు.. ఈకార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సురతాని భాగ్యలక్ష్మి,కమిటీ సభ్యులు సంబారి కళావతి, దురిశెట్టి మమత,రాయికల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి,నాయకులు శ్రీకాంత్ రెడ్డి,భూమేష్, అంది శంకర్, గంగరాజం, అశోక్,అజయ్,శంకర్,లక్ష్మి, గంగాధర్, వెంకటాద్రి, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడద్దు.. అండగా ఉంటాం

### -కాంగ్రెస్ ప్రభుత్వం,రైతు ప్రభుత్వం - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**

అకాల వర్షంతో తడిసిన ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామని,రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం రాయి కల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు.రైతులు ధాన్యం ఆరబెట్టగా,తూకం వేయడానికి సిద్ధంగా ఉందని మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉండడంతో తూకం వేసి లారీలు తెప్పించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని అధికారులను ఆదేశించారు.తమ రైతుల సమస్యను తెలుసుకొని అండగా ఉన్న జీవన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఒక్క రూపాయి నష్టం జరగకుండా చూస్తామ



ని,ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు.గతం కంటే ఈసారి రైతులు వరి పంటను అధికంగా పండిస్తున్నారని, అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న వరి సాగుకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద గాని రైస్ మిల్లర్ల దగ్గర కానీ ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసే వరకు వేచి ఉండి తూకాన్ని ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు,యూత్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,నాయకులు మండ రమేష్,అత్తినేని గంగారెడ్డి,తలారి రాజేష్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఉప్పు లక్ష్మణ్,సత్యం,జలపతి రెడ్డి కొసరి మహేష్,మధు,పొదం రాజు,జలందర్,నాగరాజు ,సాగర్,సంతోష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 59 దరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రం లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 59



ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు,తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ చాటిన గౌడ విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు జూన్ 5 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని గౌడ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గపు రవీందర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో 10వ తరగతి లో 540 పైగా మార్కులు, ఇంటర్మీడి యేట్ లో 900 మార్కులు సాధించిన విద్యార్థులు తమ మెమో, ఫోన్ నంబర్, పూర్తి అడ్రస్ తో అధ్యక్షులు దుర్గపు రవీందర్ గౌడ్ (93475645179), ప్రధాన కార్యదర్శి రాజయ్య (9441251719), కోశాధికారి జి. సత్యనారాయణ (98494 66178)లను వాట్సప్ లో సంప్రదించాలని కోరారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పూర్వ విద్యార్థులకు ఉచిత వృత్తి శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పూర్వ విద్యార్థులకు ఉచిత వృత్తి శిక్షణ ఇవ్వడానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ ప్రణాళిక రూపొందించినట్లు జగిత్యాల జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయాధికారి, మేడిపల్లి కళాశాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2017 నుంచి ఇప్పటి వరకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత విద్య అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు ఈ నెల 30వ తేదీ లోపు పూర్వం వారు చదువుకున్న గురుకుల పాఠశాల, కళాశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ ఆయా పాఠశాల, కళాశాలల్లో 3 గంటల పాటు శిక్షణ 30 రోజులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఫైనాన్స్ ఫైనాన్స్ నిర్వాహకుల వేధింపులపై ప్రజావాణిలో ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులకు బజాజ్ ఫైనాన్స్ క్రెడ్ఠి కంపెనీలు లోన్ కట్టాలని లోన్లతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులకు ఫోన్



చేసి వేధిస్తున్నారని ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. తమకు అసలు పరిచయం లేని వారికి లక్షల రూపాయలు లోన్లు ఇచ్చి ఆ లోన్లను కట్టాలని ప్రతిరోజు ఫోన్ చేసి వేధిస్తున్నారని మధ్యతరగతి కుటుంబానికి చెందిన మేము బ్రతకడానికి కష్టంగా ఉందని రోజు వారి పనులు చేసుకుని బ్రతికే నిరుపేదలను కొందరు ఫైనాన్స్ ల పేరుతో మోసం చేస్తూ ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.తమకు లోన్ తీసుకున్న వ్యక్తితో ఎలాంటి సంబం ధం లేదని అయినా కానీ ఫైనాన్స్ కంపెనీ వాళ్ళు తమను అసభ్య పదజాల ంతో దూషిస్తున్నారని ప్రజావాణిలో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేసిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**

మండలంలోని బోర్నపల్లి గ్రామం లో కోడిపెల్లి స్వప్న అను మహిళకు ఒక లక్ష నలభై వేయిల రూపా యల సిఎం సహాయ నిధి చెక్కును మాజీ మంత్రి జీవన్ రెడ్డి అందిం చారు.ఇట్టి కార్యక్రమంలో బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడిపల్లి ఆంజనేయులు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,యూత్ జిల్లా నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, బోర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పు లక్ష్మణ్, రాగుల సత్యం,మల్యాల జలపతి రెడ్డి,మాజీ సర్పంచులు మండ రమేష్,గంగారెడ్డి,తలారి రాజేష్, గుమ్మడి సంతోష్, బత్తిని నాగరాజు,సాగర్,బోర్నపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో 6గురు విద్యార్థుల డిబార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో సోమవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో 6 గురు విద్యార్థులు డిబార్ అయినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కథలాపూర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో నలుగురు విద్యార్థులు, కోరుట్ల గవర్నమెంట్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ఇద్దరు విద్యార్థులను రాష్ట్ర పరిశీలన బృందం డిబార్ చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం జరిగిన పరీక్షకు 1970 మంది విద్యార్థులకు గాను 1870 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 581 మంది విద్యార్థులకు 543 మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు.

# రైతుల పంటలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రైతుల పక్షాన ప్రశ్నించిన వారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం తప్పా కాంగ్రెస్ పార్టీ నేతలు రైతులకు చేసిన మేలేమిటని భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ, పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని ఐకెపి సెంటరులో కాంటాకోసం పోసిన దాన్యంకుప్పలు తడవడంతో రైతు కన్నీరుమున్నీరయ్యాడని, సకాలంలో దాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే ఈ పరిస్తితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్దిరోజుల క్రితం రైతులకు న్యాయం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు సురేష్ రెడ్డి ప్రశ్నిస్తే అప్పన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సురేష్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. మరి అప్పన్నపేట గ్రామంలో దాన్యం కుప్పలు తడిసి నష్టపోయిన రైతుకు ఏమి సమాదానం చెబుతారని నిలదీశారు. ముందు పాలనపై దృష్టిని సారించి తర్వాత ఇతరులపై విమర్శలు చేస్తే బాగుంటుందని వారికి హితవు పలికారు. రైసుమిల్లర్లతో అధికారులు, రాజకీయ నాయకులు కక్కుర్తిపడి దాన్యం కొనుగోలు చేయడంలో తాత్సారం చేస్తున్నారని, వర్షాకాలం ప్రారంభమైనా ఐకెపి సెంటర్లలో ఇంకా దాన్యం నిల్వ ఉండటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. సంభందిత అధికారులు వెంటనే స్పందించి దాన్యం కాంటావేసి నగదును రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి ఆద్వర్యంలో పోరాటాలు చేయడానికి వెనకాడబోమని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు నాయకులు ఇగురం రామస్వామి, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి అంజి, రేండ్ల వేణు, దేవిడి రజనీకర్ రెడ్డి, యాతం అనిల్, నారగోని సాయికిరణ్, ఆకారపు అరవింది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డీ వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సి.లక్ష్మి తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఎన్ టి పి సి నారాశాలపల్లి కు చెందిన ఎస్. ప్రవీణ్ రామగుండం ఎన్టిపిసి నిర్మాణంలో తమ భూములు పోయినందున నాన్న గారికి ఉద్యోగం ఇచ్చారని, తన తండ్రి కిడ్నీ ఫెయిల్యూర్ కారణంగా జులై 9,2024న మరణించారని, తనకు వారసత్వంగా ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ఇవ్వడం లేదని తనకు ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎన్.టీ.పి.సి, వారధి అధికారులకు రాస్తూ విచారణ చేపట్టి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని అదుపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం 10వ వార్డు రంగంపల్లి ప్రాంతానికి చెందిన ప్రజలు నివాస గృహాల సముదాయం మధ్యలో నుండి జియో సెల్ టవర్ తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాలకుర్తి మండలం బిమ్లా నాయక్ తండాకు చెందిన బి.అంజి కుమార్ తమ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేని కారణంగా రెండు సంవత్సరాలుగా మూసివేసి ఉందని, దీనిని గ్రామ గ్రంథాలయం గా వినియోగించుకొనుటకు అనుమతించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల పై కలెక్టర్ సమీక్ష

**సూర్య ఎలిగేడు**



జిల్లాలో పైలట్ మండలం గా ఎంపికైన ఎలిగేడు లో జూన్ రెండు నాటికి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించి రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలిగేడు మండలం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యలపై వచ్చినదరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి నూతన ఆర్ఓఆర్ చట్టం, భూ భారతి ప్రకారం వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 2 నాటికి పైలెట్ మండలంలో ఉన్న భూ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని, మన పరిధిలో ఉన్న సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమా వేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఎలిగేడు తహసిల్దార్ యాకన్న, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో సజావుగా సేవలు అందాలి

**- మంథని ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య మంథని**



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగు లకు సజావుగా వైద్య సేవలు అంది ంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం మంథని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు సజావుగా వైద్య సేవలందించాలని సూచించారు. ప్రతిరోజు సుమారు 250 మంది ఔట్ పేషంట్ సేవలు అందుతున్నాయని తెలుసు కున్న కలెక్టర్ ఓపి సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని వైద్య అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులను రాయాలని , అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆటంకం లేకుండా మంచి వైద్య సేవలను అందించాలని అన్నారు.ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు మండలం లో బడి బాట

**సూర్య ఎలిగేడు**



మండలం లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికొన్నత, ప్రాథమిక పాఠశాల ల లో సోమవారం బడి బాట కార్యక్రమాలు లో నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రతి సోమవారం బడి బాట పై ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఈ కార్య క్రమాల్లో ఎం ఈ వో నరేంద్ర చారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం గంద్ర దేవేందర్ రావు, హెచ్ ఎం లు బిజిలి సదయ్య, వెంకటేశ్వర్ రెడ్డి,గంగా రెడ్డి, శ్రీనివాస్, ప్రేమలత ఉమారాణి, సత్య నారాయణ, సి ఆర్ పి లక్ష్మి నారాయణ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లు, సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్య దర్శులు, మహిళ సంఘాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లి తండ్రులు, అంగన్వాడీ టీచర్లు, విద్య వంతులు పాల్గొన్నారు.

## భగీరథ పైపు లైన్ మరమ్మత్తు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు, దూళి కట్ట ఆర్ అండ్ బి రోడ్డుకు అనుకోని ఉన్న మిషన్ భగీరథ (గ్రిడ్ )మెయిన్ పైపు లైన్ లికేజి మరమ్మతులను గ్రిడ్ సిబ్బంది పూర్తి చేశారు. సోమవారం పైపు లైన్ మరమ్మతుల దృష్ట్యా గ్రిడ్ వాటర్ ను లికేజి చేసి మరమ్మతులు పూర్తి చేసినట్లు సూపర్ వైజర్ మహేందర్ తెలిపారు. ఆయన తో లైన్ మెన్ లు ప్రవీణ్, కుమార్, తిరుపతి, శ్రీకాంత్, సదయ్య, సంతూ, ప్రశాంత్ లు ఉన్నారు.

## నిరుద్యోగ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

**సూర్య మంథని**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న పూర్వ విద్యార్థులకు గురుకుల విద్యా సంస్థ వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందించిందని మంథని గురుకుల బాలుర పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గురుకుల పాఠశాలలో 2017 నుంచి ఇప్పటి వరకు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గురుకుల విద్యాసంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్సు ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి రోజు మూడు గంటల పాటు శిక్షణ 30 రోజులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

**సూర్య ఎలిగేడు**

మండలం లోని శివపల్లి గ్రామం లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖాసీం ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. ఆయన ఆర్థిక పరిస్థితి గమనించి అదే గ్రామానికి చెందిన సామాజిక కార్య కర్త పాలేపు పూర్ణ సుధాకర్ రావు 50 కెజిల సన్న బియ్యం వితరణ చేశారు. ఆయన తో రాజేశ్వర్ రావు, తండ్ర అంజి తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల కోసం ట్రై సైకిల్స్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఉన్న ఆర్థోపెడిక్ దివ్యాంగుల కోసం బ్యాటరీ తో నడిచే 20 ట్రై సైకిల్స్ అందుబాటులో ఉన్నాయని కావలసినవారు సదరం సర్టిఫికెట్ తో సమీకృత కలెక్టరేట్ లోని వికలాంగులు మరియు వయోవృద్ధుల శాఖ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని ఇతర వివరాల కోసం 70137 55418 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

# ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నాయకులకు లేదు

**- అభివృద్ధి పై చర్చకు సిద్ధమా - ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి**

**సూర్య రుద్రంగి**

ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతికకు బిఆర్ఎస్ నాయకులకు లేదని రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎంసీ చైర్మన్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఉరువలేకే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని నైతిక విలువలు ఉంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. గడిచిన 16 నెలల్లో సుమారు 100 కోట్ల నిధులను మండల అభివృద్ధి కొరకు తీసుకువచ్చారన్నారు. గ్రామంలోని 243 నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే అక్కాస్తో అవకతవకలు జరగాని ఆరోపించడం సిగ్గుచేటు అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్కటంటే ఒక్కటి మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని అలాంటివారు కాంగ్రెస్



విమర్శించడం వారి అనైతికతకు నిదర్శనం అన్నారు. గత బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం 30 సార్లు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారని కానీ ఆసుపత్రి నిర్మాణం కాలేదన్నారు. నేడు ప్రజా ప్రభుత్వం రాగానే ఈ ప్రాంత ముద్దుబిడ్డ మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా పనులు కొనసాగుతున్నాయని కొద్ది రోజుల్లోనే ప్రజలకు అందుబాటులో ఆసుపత్రి రానుందన్నారు. గ్రామంలో ఎవరైనా ఇండ్లు లేని నిరుపేదలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పార్టీలకు అతీతంగా అలాంటివారికి ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, తెలిపారు. గతంలో బిఆర్ఎస్ కు ఎన్నికల ముందే కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ గుర్తుకు వచ్చేదని గత పది సంవత్సరాలు తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదని, నేడు సూరమ్మ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని త్వరలో రైతులకు సాగునీరు సమస్య తీరుతుంది అన్నారు. ఇప్పటికైనా విమర్శలు మాని ప్రతిపక్ష నేతలు మంచి సలహాలు సూచనలు ఇచ్చి రుద్రంగి మండల అభివృద్ధి పాలుపంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, కొమిర శంకర్, తర్రె లింగం, మాడిశెట్టి అభిలాష్, పుట్కపు మహిపాల్, పిడుగు లచ్చిరెడ్డి, అల్లూరి సంతోష్ రెడ్డి, గండి అశోక్, దువ్వాక గంగాధర్, అంబటి శ్రీధర్ , అక్కెనపల్లి శ్రీనివాస్, దాసరి గంగరాజం, ఆర్మూర్ నర్సయ్య, సిరికొండ రవీందర్, దయ్యాల రమేష్, ద్వావల దిలీప్, ఎర్రం రాజలింగం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఇష్యూను పక్కదారి పట్టించేందుకే కవిత లేఖ నాటకం

**- డిసిసి ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్**

**సూర్య,వేములవాడ**

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిన కేసీఆర్ కుటుంబ సభ్యులు దోషులుగా తేలి జైలుకు వెళ్లే సమయం ఆసన్నమవుతున్న తరుణంలో ఇష్యూను డైవర్ట్ చేసేందుకు, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ డైరెక్షన్లో ఫ్యామిలీ షో నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ ఆరోపించాడు. బి.ఆర్.ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం స్వామి యాదవ్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ కవిత లేఖ ఒక పెద్ద కట్టు కథ అని, రాష్ట్ర ప్రజలతో పాటు మీడియా దృష్టిని కాళేశ్వరం ఇష్యూ నుండి మళ్లించేందుకే కవిత లేఖ విషయం బయటకు వచ్చిందని ఇదంతా కేసీఆర్ డైరెక్షన్ లోనే నడుస్తుందని, ఈ ఇష్యూపై ఎవరు మాట్లాడవద్దనీ తాజాగా కేసీఆర్ పార్టీ శ్రేణులకు ఇచ్చిన సూచననే నిలువెత్తు సాక్ష్యమని అన్నాడు. వాస్తవానికి కేసీఆర్ కుటుంబంలో ఎలాంటి గొడవలు లేవని కేవలం డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వారు చేసినా తప్పులను కప్పి పుచ్చుకోవడం కొరకు, ప్రజల్లో డ్యామేజ్ కాకుండా ఉండేందుకు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారనీ, రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని, ఆరు గ్యారెంటీల అమలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, ఇది చూసి ఓర్వలేని ట్విట్టర్ టిల్లు కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డాడు. సీఎం రేవంత్ రాజీనామా చేయాలని కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉందని, అసలు లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని



మింగిన కేసీఆర్ అండ్ ఫ్యామిలీ మొత్తం రాజకీయాలకు శాశ్వతంగా రాజీనామా చేయాలే తప్పితే ప్రజా నాయకుడు, అభివృద్ధి ప్రధాత సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయాలో చెప్పాలని కేటీఆర్ కు సవాలు విసిరాడు. ఏది ఏమైనా, ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ పార్టీకి ఇక స్థానం లేదని, రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీపై గానీ, తమ నాయకులపై గానీ బి.ఆర్.ఎస్ నాయకులు అర్థంపర్థం లేని వ్యాఖ్యలు సహించేది లేదని ఘాటుగా హెచ్చరించాడు. మీరు చేసే తప్పుడు వ్యాఖ్యలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ కాంగ్రెస్ పార్టీ సైన్యం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశాడు.

# ఇష్ట రాజ్యంగా ఇంటర్వ్యూలు..?

**- రాజీవ్ యువ వికాసాన్ని రచ్చకెక్కిస్తున్న అధికారులు - ప్రభుత్వానికి మచ్చ తెచ్చే వైఖరి మానుకోవాలి**

**సూర్య మల్లాపూర్**

నిరుపేద యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని మండల అధికారులు అపహాస్యం చేస్తున్నారు. రోజుకో చర్చకు దారితీసేల వ్యవహరించడంతో రాజీవ్ యువ వికాసం కొరకు దరఖాస్తు చేసుకున్న యువత అయోమయానికి గురువతున్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివొ, బ్యాంకు మెనెజర్ లతో శుక్రవారం ప్రారంభించిన ఇంటర్వ్యూలో సిబిల్ స్కోర్ లేదని దరఖాస్తు దారుల పేర్లను నోటిస్ బోర్డ్ లో అతికించి అనర్హులుగా తెలిపి వాళ్లను ఇంటర్వ్యూ కి అనుమతించలేరు. దీనిపై అడ్వకేట్ ఎర్ర రమేష్ ప్రశ్నించారు ఉపముఖ్య మంత్రి సిబిల్ స్కోర్ అవసరం లేదని తెలిపిన ప్రస్తావన లేవనెత్తారు. ఇది కాస్త మండలంలో చర్చనీయాంశంగా మారింది కాగా సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూ లో సిబిల్ స్కోర్ లేని



వాళ్ల పేర్లు లేకుండా.. అర్హుల లిస్ట్ ఇదేనని నోటిస్ బోర్డు లో మరో లిస్ట్ అతికించారు. ఇదేంటి సిబిల్ స్కోర్ కి సంబంధం లెదా అని ఎంపిడివొ శశికుమార్ రెడ్డి ని వివరణ కోరగా ఏలాంటి అపోహాలు వద్ద ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరూ ఇంటర్వ్యూ కి అర్హులే పాల్గొనండి అని తెలిపారు. అయితే గత మూడు రోజులు గా సిబిల్ స్కోర్ లేదనే నెపంతో అనర్హులుగా చూపిన యువత పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇలా ఇష్టానుసారంగా ఇంటర్వ్యూ లు నిర్వహించటంతో ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా అధికారులు వ్యవహరిస్తున్నారు అనడంలో సందేహమే లేదు. దీనిపై పలువురు స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్న అధికారుల వైఖరి మానుకోవాలని నిరుపేద యువత కోసం అమలు చేస్తున్న పథకాన్ని నీరుగార్చద్దని అంటున్నారు. లోన్ ఇవ్వడం ఇవ్వకపోవడం తదుపరి విషయం అయితే ఎంపిడివొ రెండు రకాలుగా వ్యవహరిఒచడం పై యువతమండిపడుతున్నారు. గత ఇంటర్వ్యూ లో సిబిల్ లేదని అనుమతించని యువత కు మల్లీ ఇంటర్వ్యూ నిర్వహిస్తారా లేదా వేచి చూడాలి.

# పేద కుటుంబాలకు నగదు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిపల్లె గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన ముక్కెర లక్ష్మి-వెంకటేష్ ల కూతురు వైష్ణవికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5564/-నగదుతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం, అదే గ్రామానికి చెందిన పిడుగు రాములు (58) ఇటీవల అనారోగ్యం కారణంగా చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25 కిలోల బియ్యం, అలాగే స్థానిక కమాన్పూర్ గ్రామపంచాయతీ ఇస్లాం నగర్ లోని పేద కుటుంబానికి చెందిన ఎండి. ఫహీమ్ కూతురు పర్వీన్ వివాహానికి కూడా పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.5564/- రూపాయల నగదును సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్పూర్ మండల మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా వారి ఇంటికి వెళ్లి ఒక్కో కుటుంబానికి అందజేశారు. ముందు ముందు వారికి అండగా ఉంటానని తెలియజేసారు. అలాగే ఈ సహాయ కార్యక్రమాలు ఎలాంటి స్వార్థం, లాభాపేక్ష లేకుండా తాను నిజాయితీగా సంపాదించిన సొంత ఆదాయం నుంచే నిస్వార్థంగా సేవ చేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, గెల్లు లింగయ్య, చెన్నోజు చంద్ర శేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, గుంజపడుగు నవీన్, కామ సంతోష్ లతో పాటు ఎండి. రఫీక్, లల్లు భాయ్, దేవునూరి చంద్ర మౌళి, ఆడెపు రాజేష్, ఖాజా పాషా, రాచకొండ శ్యామ్, కురిమిళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# జూదం ఆడుతున్న ఐదుగురి అరెస్ట్

**- రూ. 10,460/- నగదు, పేకాట ముక్కలు స్వాధీనం**

**- టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గోపతి రవీందర్**

**సూర్య కరీంనగర్**

మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేగురుపల్లి గ్రామంలోని సోమవారం బహిరంగ ప్రదేశంలో అక్రమంగా జూదం ఆడుతున్న ఐదుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం పట్టుకుంది.టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆదేశాల మేరకు, మానకొండూరు పోలీసులు పక్కా సమాచారంతో వేగురుపల్లి గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో, బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి జూదం ఆడుతున్న రూ. 10,460/- (పదివేల నాలుగువందల అరవై రూపాయలు) నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేయబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మానకొండూరు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు. జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

**మంత్రులకు, అధికారులకు ప్రజా ప్రతినిధులకు**

# కృతజ్ఞతలు తెలిపిన ట్రస్మా రాష్ట్ర బృందం

**సూర్య కరీంనగర్**

రాష్ట్రంలో నూతన పాఠశాల ప్రారంభ ప్రక్రియను, ప్రస్తుత పాఠశాలల తరగతుల upgradation కొరకు సుమారు 500 పాఠశాలలు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాల్సి ఉండగా, ప్రభుత్వం ఆన్లైన్ సైట్ మూసివేయడం తో చాలా మంది ఆందోళన గురయ్యారు. ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, సిరిపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ట్రస్మా బృందం మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబుని, పొన్నం ప్రభాకర్ ని, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని కలిసి వారి ద్వారా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణాని కలిసి సమస్యను వివరించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి నూతనంగా పాఠశాల ప్రారంభించుకునే వారి కోసం, తరగతులను అప్గ్రేడ్ చేసుకునే వారికోసం ఆన్లైన్లో రెండు వారాలు అవకాశం కల్పించినారు. దీనిని రాష్ట్రంలో నూతనంగా పాఠశాలలు ప్రారంభించే వారు, తరగతులు అప్గ్రేడ్ చేసుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి తెలిపారు.ట్రస్మా రాష్ట్ర శాఖ విన్నపాన్ని మన్నించి రెండు వారాలపాటు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ట్రస్మా రాష్ట్ర శాఖ తరఫున ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర నాయకులు సిరిపురం సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐవి రమణ రావు రాష్ట్ర కోశాధికారి జయసింహ గౌడ్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఎన్ వెంకటేశ్వరరావు రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ రాపోలు విష్ణువర్ధన్ రావు, ట్రస్మా రాష్ట్ర బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధి" కూలీలతో "ఫిష్ పాండ్"ల నిర్మాణాలు

## - చెరువుల్లోచేపల పెంపకంతో "ఉపాధి"... రామడుగు మండలంలో విస్తృతంగా పనులు పూర్తి....

**సూర్య రామడుగు**

వేసవికాలంలోఉపాధి హామీ కూలీలతో గుండి చిప్పకుర్తి రామడుగు దేశరాజు పల్లి వెదిర వెలిచాల తో పాటు పలు గ్రామాలలో ఉపాధి హామీ ఆయా గ్రామాలలోని చెరువులలో ఫిష్ పాండ్ (చేపల చెరువు) లను నిర్మిస్తున్నారు. వీటితోపాటు రామడుగు మండలంలోని అన్ని గ్రామాలలో చేపల చెరువు కోసం ఫిష్ పాండ్ ల నిర్మాణాలను వేగవంతంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల ఎంపీడీవో సంగి



రాజేశ్వరి ఆధ్వర్యంలోఏపీవో రాధా ఉపాధి హామీ కూలీలతో త్వరితగతిన పనులను పూర్తి చేయించారు. ఈ ఫిష్ పాండ్ 4 స్టెప్పులలో మెట్ల మాదిరిగా పూర్తి చేస్తున్నారు.. చెరువులలో పూర్తిగా అంతర్భాగం కాకుండా చెరువులలో పై భాగంలో ఈ ఫిష్ పాండ్ లను నిర్మాణాలనుపూర్తి చేస్తున్నారు. వర్షాకాలంలో వర్షాలతో నీటితో నిండి ఉంటుంది.. కానీ వేసవిలో మాత్రం నీరంతా చెరువు లోపలికి వెళ్లడంతో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన పిష్ పాండ్ లలో పెంచిన చేపలనుమత్స్యకారులు పట్టుకోవడం వల్లఆర్థిక స్వావలంబన చేకూరుతుంది.. దీంతో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన చేపల పెంపకం



అటు మత్స్యకారులకు ఇటు ఉపాధి హామీ కూలీలకు ప్రయోజనాలను చేకూరుస్తుంది................

**"చేపల" పెంపకం కోసం ఫిష్ పాండ్ ల నిర్మాణం....**

సంగి రాజేశ్వరి ఎంపీడీవో.రామడుగు.

జిల్లాఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం ద్వారా రామడుగు మండలంలోని అన్ని గ్రామాలలో చెరువులలో చేపల పెంపకం కోసం ప్రత్యేకంగా ఫిష్ పాండ్ నిర్మాణం వేసవికాలంలో వేగవంతంగా చేపట్టి పూర్తి చేశాము.. వీటి నిర్మాణాలతో మత్స్యకారులు చేపలు పెంచుకోవడం వల్ల ఆర్థికంగా స్వావలంబన చేకూరుతుంది..

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై పోలీసులు లాఠి ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

## - నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల క్యాంపు కార్యాలయం పైన కాంగ్రెస్ గుండాలు దాడి చేయడంతో... అడ్డుకోబోతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై పోలీసులు లాఠి ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు గుండాల్ల వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులకు ఒక క్యాంప్ కార్యాలయంపైన దాడి చేయాల్సినంత అవసరం ఏముంది? పోలీసుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని గతంలో కూడా మాజీ మంత్రి హరీశ్ రావు క్యాంప్ కార్యాలయంపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి దాడిచేశారు అని అన్నారు.నేషనల్ హెరాల్డ్ కేసులో ఇప్పటికే కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నిందితులుగా ఉండగా.. తాజాగా కోర్టుకు సమర్పించిన ఛార్జ్ షీట్ లో రేవంత్ రెడ్డి పేరు కుడా చేర్చడంతో దీని నుండి తెలంగాణ ప్రజల దృష్టిని మార్చడానికి, మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీకి జరిగిన అవమానాన్ని బయటపెట్టడంతో దాని నుండి కూడా ప్రజల దృష్టిని మార్చడానికి ఇలాంటి కుట్రలు పన్ని ఉద్దేశపూర్వకంగా దాడులకు ప్రేరేపిస్తున్నారు అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల క్యాప్ కార్యాలయాల పైన



దాడులు జరగలేదు. అహంకారంతో విర్రవీగిన శిశుపాలుడు తనకు తిరుగులేదని తప్పు మీద తప్పు చేసుకుంటూ పోయినట్టు.. అధికారం రాగానే రేవంత్ రెడ్డి తన ఇష్టం వచ్చినట్టుగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ తప్పుల మీద తప్పులు చేస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసే ప్రతి తప్పును రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు, సరైన సమయంలో తగిన గుణపాఠం నేర్పుతారు. ఇప్పటికైనా మీ వక్రబుద్ధి మానుకొని ప్రజలకు సేవ చేయడం పైన దృష్టి పెడితే బాగుంటుందని అన్నారు.

# యువత భవితకు ప్రభుత్వ పథకాలతో ధీమా

## - సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య తిమ్మాపూర్**

ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్రీడా మైదానంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానకొండూర్ నియోజక వర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, బెట్టింగులు, డ్రగ్స్ కు అలవాటుపడి యువకులు భవిష్యత్తును విచ్చిన్నం చేసుకోవద్దని కోరారు. యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా యువకులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు యువత భవితకు ధీమా కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందని,అందుకే యువజన కాంగ్రెస్ తరపున క్రీడలను ప్రోత్సహిస్తున్నామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. యువకుల్లో మార్పు కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలనే మంచి ఉద్దేశంతో యువకుల్లో మార్పును ఆశిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్మమెంట్ నిర్వహించడం ముదావహమన్నారు. మాదర ద్రవ్యాలకు దూరంగా ఉంటూ యువత దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐపీఎల్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెటర్లు వెలికిలోకి వచ్చి ప్రతిభను చాటుకుంటున్నారని, వైభవ్ సూర్యవంశీ,యశస్వి జైస్వాల్ ఇందుకు నిదర్శ మని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో



యువజన కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రం వాసు, తాళ్లపల్లి శ్రీకాంత్, తుర్తి అరవింద్, ఎల్కపల్లి సిద్దార్థ్, ముక్కెర సతీష్ కుమార్, మహేశ్ చంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ 32 జట్లు పాల్గొంటుండగా, ప్రారంభ పోటీ తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి, మానకొండూర్ మండలం వన్నారం గ్రామ జట్ల మధ్య జరిగింది.

# విద్యుదాఘాతంతో గేదె మృతి

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణ శివారులోని గుండ్ల చెరువు పోచమ్మ దేవాలయ సమీపన గొల్లవాడకు చెందిన సింగరవేణి శ్రీనివాస్ గేదె విద్యుదాఘాతంతో సోమవారం మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. గేదె దేవాలయ సమీపాన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమీపాన మేత మేస్తుండగా విద్యుత్ షాక్ వల్ల గేదె మృతి చెందిందని, దీనివల్ల రైతుకు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని వారు తెలిపారు.



# జూన్ 2 వరకు కనీస వేతన చట్ట సవరణ చేయాలి

## - బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్

**సూర్య కరీంనగర్**



తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ రెండు లోపు కనీస వేతన చట్ట సవరణ చేపట్టాలని, లేనిపక్షంలో కార్మికుల తో కలిసి చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు . కరీంనగర్లోని బిఎంఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ నెల 25న హైదరాబాద్ లో జరిగిన బిఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కార్మికుల సంక్షేమం కోసం కొన్ని తీర్మానాలను ఆమోదించడం జరిగిందన్నారు.అందులో ముఖ్యంగాగత 18 సం,,లు గా పెండింగ్ లో ఉన్న కనీస వేతన చట్ట సవరణ చేసి తక్షణమే గెటిట్ పాస్ చేయాలని, ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియూ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ఈ ఎస్ఐఎస్ సెంటర్ లో మందుల కొరతలేకుండాచూడాలనీ,అంగన్వాడీ, ఆశా, మిడ్- డే- మీల్స్ వర్కర్స్ ని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలనీ, కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనే అంశాలపై తీర్మానం చేసినట్టు వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, నాయకులు కర్ణకంటి సత్యం, మొగిలిపాళెం తిరుపతి, రేణికుంట శంకర్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవులను అక్రమంగా తరలించే వారిపై దృష్టి సారించండి

## -బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడీ వేణు ప్రసాద్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలో బక్రీద్ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించే అవకాశం ఉందని, విచ్చలవిడిగ గోవులను వధించే వారిపై ,క్రయవిక్రయాలు జరిపే వారిపై తగిన నిఘా ఉంచాలని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రాబోయే బక్రీద్ సందర్భంగా గోవులు, దూడలను పశు వైద్యుల , మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండా, గోవుల ఆరోగ్య పరిస్థితి సమీక్షించకుండానే అక్రమంగా పశువులను వధించే అవకాశం ఉందని తెలిపారు.ముఖ్యంగా గో దళారులు, గోమాంస వ్యాపారులు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా పశువులను బలిస్తున్నారని పేర్కొన్నారు. గోవదపై కఠిన చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడంలేదని, దీంతో ఈ వ్యాపారం చేసేవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి, అక్రమంగా గోవులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సోమిడి వేణు ప్రసాద్ జిల్లా అధికారులను కోరారు.

# ఏఐఎఫ్‌డిఎస్ నూతన కమిటి ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్:**

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్‌డిఎస్) ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్తుల విష్ణు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్, తెలంగాణ రాష్ట్ర ఏఐఎఫ్‌డిఎస్ ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యే సుంకె

**సూర్య గంగాధర**



సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తీవ్రంగా ఖండిం చారు.ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పాలకులు ఈవిధమైన దాడులను ప్రోత్సహిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నారని ఆయన స్థానిక శాసనసభ్యుడి అధికారిక క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ నాయకులను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అత్యుత్సాహం కనబర్చి లాఠీలతో చితకబాదడం శోచనీయమని అని తెలిపారు క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

# ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలి

## - స్థానిక యువత నైపుణ్యం పెంపొందించి పరిశ్రమల స్థాపనకు కృషి

## - గ్రామీణ ప్రోటో టైపింగ్ & ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి దుద్దిళ్లశ్రీధర్ బాబు

**సూర్య మంథని**

ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోో బస్ డిపో సమీపంలో డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్వర్క్ లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామీణ ప్రోటో టైపింగ్ %do% ఇన్నోవేషన్ సెంటర్ ను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, టీ వర్క్స్ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు సాంకేతిక పరంగా వారికి ఉన్న నైపుణ్యాన్ని బయటికి తీసుకుని వచ్చేందుకు మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైపింగ్ %do% ఇన్నోవేషన్ సెంటర్ ఉపయోగ పడుతుందని అన్నారు. మంథని పట్టణంలో టీ వర్క్స్ బృందం నుంచి ముగ్గురు శిక్షకులను నియమిస్తామని, భావితరాలకు విజ్ఞాన నిలయంగా మంథని ప్రాంతం నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. స్థానికంగా ఉన్న పిల్లలకు కింది స్థాయి నుంచి సంపూర్ణ పరిజ్ఞానం అందించేందుకు చర్యలు



చేపట్టామని అన్నారు.మన జిల్లా పరిధిలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రోటో టైపింగ్ %do% ఇన్నోవేషన్ సెంటర్ ను పరిశీలించేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. పాఠశాల విద్యార్థులకే కాకుండా ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కూడా వీటిని వినియోగించుకోవాలని అన్నారు. రైతులకు ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి వారికి వచ్చే వివిధ ఆలోచనలు కూడా కార్యరూపం దాల్చేందుకు సహకారం అందిస్తామని అన్నారు. ప్రపంచ స్థాయిలో మంథని మేధస్సుకు చిహ్నంగా నిలవాలని కృషి చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ కు దాదాపు 250 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతమైన మంథనిలో చిన్న సాఫ్ట్ వేర్ కంపెనీ తీసుకొని వచ్చామని, భవిష్యత్తులో ఇక్కడ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని చూపించి అనేక కంపెనీలను తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రోజు వారి జీవనంలో మనకు ఉన్న అనేక సమస్యలను సాంకేతికతను వినియోగించి చిన్నచిన్న మార్పులుచేస్తే పరిష్కారమవుతాయని మనకు ఆలోచన వస్తుందని, అటువంటి ఆలోచనలను వాస్తవ రూపంలో దాల్చేందుకు సహకారం అందించే దిశగా టీ వర్క్స్, డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ బృందం ఆధ్వర్యంలో ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు వచ్చే నూతన ఆలోచనలను ఇక్కడఉన్న ప్రోటోటైపింగ్ యంత్రాల మెషిన్స్ ద్వారా తయారీకి ప్రయత్నిస్తామని అన్నారు. రోజువారి సమస్యల పరిష్కారం ఆలోచనలు ముందుగా చిన్న స్థాయిలో తయారుచేసి సరిగ్గా పని చేసినట్లయితే పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కూడా సహకారం అందుతుందని అన్నారు. డ్రీమ్ స్టార్ట్ అండ్ రైస్ ఇన్నోవేషన్ నెట్ వర్క్ కు వయసుతో సంబంధం లేకుండా వినూత్న ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చి వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సంచాలకులు జోగేందర్, మంథని ఆర్డీవో. కె.సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయాలి

## - కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో వరి ధాన్యం కేంద్రాలలో ఉన్న ధాన్యము ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు ఆదేశించారు.సోమవారం జగిత్యాల రూరల్ మండలం సోమన్ పల్లి, ధర్మపురి మండలం జైనలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు సెంటర్లలో ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అన్నారు. సెంటర్ ఇంచార్జ్ అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. వారి వెంట ఆర్డిఓ మధుసూదన్, డి ఎం జితేంద్ర ప్రసాద్, జగిత్యాల రూరల్ తహసిల్దార్ శ్రీనివాస్, ధర్మపురి ఇన్చార్జ్ తహసిల్దార్ సుమన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ ఆఫీసపై కాంగ్రెస్ దాడి..

## - అడ్డుకున్న బి ఆర్ఎస్- పోలీసుల లాఠీ ఛార్జ్



**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్లలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ప్రోటోకాల్ వివాదంపై రోజురోజుకు తీవ్ర రగడ రాజేసుకుంది.కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ పార్టీల నేతలు సవాళ్లకు ప్రతి సవాళ్లు విసురుకుంటూ ఘర్షణ వాతావరణానికి తెరలేపారు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పెట్టాల్సిందేనని లేకపోతే అధికారిక కార్యక్రమాల ను అడ్డుకుంటామని బిఆర్ఎస్ నేత సవాలు విసరగా,అదే కాంగ్రెస్ నేత సిరిసిల్ల క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెడతామని సవాలు విసురుతు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు.ఈ నేపథ్యంలో సోమవారం క్యాంపు కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడానికి కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.అదే సమయంలో బిఆర్ఎస్ నాయకులు క్యాంపు కార్యాల యం వద్దకు చేరుకోవడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.ముందే క్యాంపు కార్యాలయం వద్ద భారీగా మోహరించిన పోలీసులు ఇరువర్గాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు.పరిస్థితులు చేయి దాటడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నేతలపై పోలీసులను లాఠీ చార్జ్ చేశారు.అయినా విషయం సద్దుమనగకపోవడంతో ఇరు పార్టీల నేతలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ నాయకుల ను సిరిసిల్ల పోలీస్ స్టేషన్ కు, బిఆర్ఎస్ నాయకుల ను తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులతో పాటు పలువురు నేతలకు స్వల్ప గాయాలయ్యాయి.తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు వైద్య బృందం వచ్చి ప్రాథమిక చికిత్స చేశారు.దాడి విషయం తెలుసుకున్న పలు మండలాల భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్కు తరలిరావడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గుండాల్లాగా మారి దాడుల కు దిగారని, ఇరు వర్గాలను సమన్వయం చేయాల్సిన పోలీసులు విచక్షణ కోల్పోయి తమపై లాఠీచార్జి జరిపారని ఇది హేయమైన చర్యని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు. ప్రోటోకాల్ గురించి గొంతు చించుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టలేదని తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ప్రశ్నించారు.క్యాంపు కార్యాలయంలో ఫోటో పెట్టడానికి వెళ్తే బిఆర్ఎస్ నాయకులు గుండాల్లాగా మారి తమపై దాడికి దిగారని దీనిపైన అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.





# స్మశానవాటికలో సౌకర్యాలు శూన్యం

**సూర్య కొత్తపల్లి/కరీంనగర్ రూరల్ ......**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న కొన్ని గ్రామాలను నగర పాలక సంస్థలో విలీనం చేసింది. అందులో దుర్శెడ్ గ్రామం ఒకటి. ఐతే పేరుకే మాత్రమే విలీనం జరిగాయి కానీ, మౌలిక వసతులు కల్పించటం ప్రభుత్వం విఫలమైందని చెప్పవచ్చు. మరి ముఖ్యంగా దుర్శెడ్ వార్డు పరిధిలో ఎవరైన చనిపోతే.. అంతిమ సంస్కారాలు నిర్వహించు కునేందుకు. కనీస సౌకర్యాలు లేని స్మశాన వాటిక ఇందుకు నిదర్శనం అంటున్నారు గ్రామస్థులు అంత్యక్రియల తరువాత కనీసం స్నానాలు చేయడానికి కూడ ఎలాంటి వసతులు లేవని..స్మశాన వాటికకు నీటిని సరఫరాచేసే పైప్ లైన చెడిపోయి ఐదు నెలలు గడుస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడని.. స్మశానవాటికలో విద్యుత్ దీపాలు వెలగడం లేదని స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరిగి, పాములు, తేళ్లు తిరుగుతున్నాయని కాలు మోపడానికి కూడ సందు లేకుండా చెత్త చెదారం తో నిండి, దుర్గంధము వెదజల్లుతోందని మరీ ముఖ్యం గా రాత్రి వేళల్లో అంతిమసంస్కారాలు చేయాలంటే వాహనాలను



నిలిపి వాటి వెలుతురులో అంతిమ సంస్కారాలు నిర్వహించుకునే పరిస్థితి నెలకొనిఉన్నదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే గ్రామంలో ఇద్దరు వ్యక్తులు చనిపోతే.. వారికి అంతిమసంస్కారం చేయడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కున్నామని వారి బంధు వులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి స్మశాన వాటికను బాగు చేయాల్సిందిగా గ్రామస్థులు కోరుతున్నారు. దుర్శెడ్ గ్రామాన్ని పేరుకే నగరపాలక సంస్థ లో విలీనం చేశారని మౌలిక వసతులు కల్పించటం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు. దుర్శెడ్ వార్డు పరిధిలో ఎవరైనా చనిపోతే.. అంతిమ సంస్కారాలను జరుపుకోవడంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని.. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విలీన గ్రామాలకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా నిధులను కేటాయించి విలీన గ్రామాలను అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వానిది అబద్దపు ప్రచారం

## - సర్పంచుల జె.ఏ.సి.జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం

సూర్య గంగాధర

సర్పంచుల పెండింగ్ బిల్లులపై విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం అబద్దపు ప్రచార%శీ% చేస్తుందని ప్రచారం వలన మనోవేదనకు గురి చేసి సర్పంచులను ఆత్మహత్యలు చేసుకునే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రేరేపిస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సర్పంచుల జె.ఏ.సి.జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం(సాగర్ ). అన్నారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులను ఎంబి రికార్డ్ చేసి గ్రామపంచాయతీ పండ్ ఎస్.ఎఫ్.సి., జెంర్రల్ పండు ద్వారా మాత్రమే బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.డి.ఎఫ్.ద్వారా విడుదల చేశామని అబద్దం చెబుతుందన్నారు. ఎస్.డి.ఎఫ్.ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న



కాంట్రాక్టర్లు మాత్రమే వారు చేసిన పనులకు బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందని జిల్లాలో రెండు వేల ఎస్.డి.ఎఫ్ చెక్కులు పెండింగ్ లో ఉంటే కేవలం తొమ్మిది చెక్కులు మాత్రమే విడుదల చేసిందనీ మిగిలిన చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.అబద్దపు ప్రచారాన్ని ఖండిస్తూ త్వరలోనే చీఫ్ సెకరేటర్.మరియు పంచాయితీ రాజ్ కమిషనర్ గారిని సమాచార హక్కు చట్టం ద్వారా సర్పంచులకు రావల్సిన పెండింగ్ బిల్లులు, చెల్లించిన బిల్లుల సమాచారాన్ని కోరుతామని అన్నారు.బిల్లుల విడుదల అబద్దపు ప్రచారం వలన అప్పులవారు ఇంటికి వచ్చి బిల్లులు వచ్చాయి అప్పులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు.దీంతో తీవ్ర మనోవేదనకు గురైన సర్పంచులు ఆత్మ హత్యలు చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం ప్రేరేపిస్తుందన్నారు..ఇప్పటికైన సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల జె.ఏ.సి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేచినేని నవీన్ రావు.వేముల దామోదర్.ఎండి నజీర్ హుస్సేన్.శ్రీమల్ల మెగరాజ్.జిల్లా నాయకులు మడ్డపెల్లి గంగాధర్.రామిడి సురేందర్.ముక్కెర మల్లేశం. వద్దూరి ఆదిమల్లు.పంజాల అంజన్న.పొట్టాల కనకయ్య.తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పేరిట ప్రజలను భయాందోళనకు గురిచేయకండి

### -ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

సూర్య -కోరుట్ల



ప్రపంచ వ్యాప్తంగా కరోనా పేరిట జరిగిన విధ్వంసం మర్చక ముందే మళ్లీ మనల్ని భయాందోళనకు గురిచేసే గందరగోళం పునరావృతం అవుతుందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. సోమవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ కేవలం భయాందోళన వల్లే చాలా మంది గతంలో మృతి చెందారని ఇకపై అలాంటి సమస్యలు రాకూడదని దానికి దేశ పౌరులుగా మనందరి బాధ్యత'గా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న పుకార్లు నిజమైన వాటిని పదేపదే పెట్టడం వల్ల తీవ్ర ప్రాణనష్టం జరుగుతుందని అది గతంలో మనందరం సవి చూశామని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు, వైద్యులు వారి సిబ్బంది, పోలీసులు, రెవెన్యూశాఖ, పాత్రికేయులు ప్రజలను అప్రమత్తం చేయడంలో వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారని భవిష్యత్తులో కూడా వారి సేవలు వుంటాయని అలాంటి అప్పుడు సోషల్ మీడియాలో వ్యాపార దృక్పథంతో ప్రజలను భయాందోళనకు గురిచేసి లబ్ది పొందాలని చూడడం కొందరు మానుకోవాలని పేట భాస్కర్ సూచించారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా భగవాన్ యాదవ్

సూర్య ఎండపల్లి



బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక భగవాన్ యాదవ్ ను నియమిస్తూ ఈ మేరకు రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా ఇంచార్జీ ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భగవాన్ యాదవ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేశం లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బీసీ లను ఐక్యం చేస్తూ, జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గాలను ఏర్పాటు చేయించి, బీసీలు రాజ్యాధికారం సాధించేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## గుండారం లో ఇంటింటికి పెద్దమ్మ తల్లి జోగు.

సూర్య సెంటినరీ కాలనీ



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో ముదిరాజ్ సోదరులు పెద్దమ్మ తల్లి జోగును సోమవారం నిర్వహించారు. ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి కొలుపులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బియ్యం భక్తుల వద్ద నుండి సేకరించి పెద్దమ్మ తల్లికి బోనం సమర్పిస్తారు. కాగా మంగళవారం నుంచి కొలుపు ఉత్సవాలు ప్రారంభమై బుధవారం సాయంత్రం పెద్దమ్మ తల్లి వద్ద బోనాలు సమర్పణతో బోనాలు ముగుస్తాయి. అలాగే పెద్దమ్మ తల్లి వద్ద ఇప్పటికే భక్తులు చేరి పూజలు చేయడం జరుగుతుంది. పంబాల పూజారులు పెద్దమ్మ తల్లి వద్ద పూజలు నిర్వహించి కొలువు ఉత్సవాలను ప్రారంభించారు. రెండు రోజులపాటు గుండారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొననుంది.

## వేధింపులపై ప్రజావాణిలో ఫిర్యాదు

సూర్య రామడుగు



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ మహేశ్వర్ కు మూడపల్లి శ్రీనివాస్ కుమార్ వినతిపత్రం అందించారు. వావిలాలపల్లి కి చెందిన రమాదేవి ఇంటిపై వేధింపులు బెదిరింపులు దౌర్జన్యాలు అక్రమ నిర్మాణాలు ఇంటి హద్దుల చెరిపేసిన ఓ మాజీ కార్పొరేటర్ పై అధికారులు విచారణ జరిపినప్పటికీ ఎలాంటి నివేదిక ఇప్పటివరకు ఇవ్వలేదని వెంటనే శ్వేత పత్రం విడుదల చేసి కారకులైన వారిపై చర్య తీసుకోవాలని వినతిపత్రంలో సమర్పించారు.

## బిసి వాటా పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### - బిసి ఆజాది ఫెడరేషన్

సూర్య హుజురాబాద్

అసెంబ్లీలో ఆమోదం పొందిన 42 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని, ఆ తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం హుజురాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో ఏవో కి వినతి పత్ర%శీ% అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సగభాగానికి పైగా ఉన్న బిసి లు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వాలు పని చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బిసి లకు ఇచ్చిన హామీలైన స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా, ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టులు మెయింటెనెన్స్ కాంట్రాక్టుల్లో 42 శాతం వాటా, ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్, ఎంబిసి మంత్రిత్వ శాఖ, పరిపూర్ణమైన రియంబర్స్ మెంట్, తెలంగాణ ఫిషరీస్ బోర్డ్, మహాత్మ జ్యోతిబాపూలే బిసి సబ్ ప్లాన్, మండలానికి ఒక గురుకుల పాఠశాల, ప్రతి జిల్లాకు డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలో వృత్తి బజార్లు ఇస్తామని హామీ ఇచ్చారని, వెంటనే వాటిని అమలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం వాటా పెంచాలని, ఈ రాష్ట్రంలో కులగణన చేయాలని అనేక పోరాటాలు చేశామని బిసి ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అమరణ నిరాహార దీక్ష చేశారని, ఈ పోరాటాల ఫలితంగా అసెంబ్లీలో బిల్లులను తీర్మానం చేశారని, వెంటనే వాటిని అమలు చేయాలని అన్నారు. కోర్టు సీలింగ్ ను సాకుగా చూపుతు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి అమలు చేసే అధికారం ఉన్న తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాద్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర నాయకురాలు బింకి రాణి, జిల్లా ఉపాధ్యక్షుడు తాదూరి మల్లేష్ గౌడ్, హుజురాబాద్ మండల ఉపాధ్యక్షుడు ముప్పుకోటి రజక తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ

సూర్య కోరుట్ల రూరల్



పట్టణంలోని ఐలాపూర్ రోడ్ రైల్వే బ్రిడ్జి పైన ఎస్పీ విశ్వకుమార్ ఆదేశాల మేరకు సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై రామచందర్ వాహనాలు తనిఖీ నిర్వహించారు వాహనాలకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్సై రామచంద్ర మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని డ్రైవింగ్ లైసెన్స్ వాహనాల పత్రాలు లేకుండా వాహనాలు నడప రాదని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పుల సిబ్బంది రాజేష్, అశోక్, రాజు, నాయక్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

సూర్య కోరుట్ల రూరల్



పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పక్క వద్ద ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై రామచ ంద్ర సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు భారీగా పెరిగాయని నకిలీ యాపుల తో సైబర్ నేరగాళ్లు అమాయకులను ఎంచుకొని వారి బ్యాంకులలో ఉన్న ఖాతాలను పరిశీలించి వారికి మీ బ్యాంకులో మీ బ్యాంక్ ఖాతాలో వెయ్యి రూపాయలు లేదా పది వెయిలుగాని జమ అయ్యాయని అబద్దాలతో నమ్మబలికి వారు మెసేజ్లను మా యొక్క ప్రజలకు పంపుతున్నారని అలాంటి వాటిని,క్లిక్ చేసినచో ఖాతాలో ఉన్న డబ్బులు అదృశ్యం అవుతాయని, ఇలాంటి మోసాలను ఈ మధ్యకాలంలో మనం చూస్తున్నామని ప్రజలు సైబర్ నేరాల వలలో పడకుండా తీరని నెంబర్ల తో ఫోన్ కాల్ దీపకూడదని మెసేజ్ లను క్లిక్ చేయకూడదని, ఎస్సై రామచందర్ ప్రజలకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజేష్, అశోక్, రాజు నాయక్ లు పాల్గొన్నారు.

## జూన్ 3న ఆధార్ వివరాలు, బయోమెట్రిక్ అప్డేట్ కోసం మెగా క్యాంప్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



ఆధార్ కార్డులో వివరాలు, బయోమెట్రిక్ అప్డేట్ కోసం జూన్ 3వ తేదీన పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ నందు మెగా క్యాంపును ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వివరాలు బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం స్కూల్స్ స్టార్ట్ చేశాక క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్రా, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఈడిఎం కవిత , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు..

### - వ్యవసాయ అధికారిని త్రివేదిక...

సూర్య రామడుగు

వచ్చే ఖరీఫ్ లో రైతుల కోసం వచ్చిరోట (జీలుగ) విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారిని త్రివేదిక తెలిపారు.. జీలుగవిత్తనాలు కావలసిన రైతులు తమ వెంట పట్టాదారు పాసుబుక్ ఆధార్ కార్డు జిరాక్స్ మొబైల్ నెంబర్ వెంట తీసుకురావాలని సూచించారు. 30 కిలోల బ్యాగుకు2137.50 ధర 2.20 నుండి మూడు ఎకరాల లోపు చల్లుకోవచ్చని సూచించారు. విత్తనాలు రామడుగు కొక్కెరకుంట సింగిల్ విండో కార్యాలయాలలో షానగర్ లోని ఆగ్రోస్ రైతుసేవ కేంద్రాలలో తీసుకోవాలని సూచించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ డెలివరీ కొరకు ప్రోత్సహించాలి

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

**సూర్య కరీంనగర్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన మహిళా సూపర్వైజర్లు అందరితో సమీక్షా సమావేశము నిర్వహించనైనది. ఇందులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీగా సమీక్షిస్తూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొదటి కాన్పుల కొరకు గర్భవతులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సాధారణ డెలివరీ కొరకు ప్రోత్సహించాలన్నారు. గైనకాలజీ డాక్టర్ చేత హెల్త్ చెకప్ చేయిస్తూ సిజేరియన్ డెలివరీల వల్ల ఉత్పన్నమయ్యే అనారోగ్య సమస్యలను గర్భిణీ స్త్రీ కి మరియు ఆమె కుటుంబ సభ్యులకు తెలియచేయాలన్నారు. గర్భవతి సమయంలో వారికి ఏమన్నా అనారోగ్య సమస్యలు ఉంటే వాటికి పూర్తిగా చికిత్స అందించి నార్మల్ డెలివరీ కొరకు వారిని ప్రోత్సహించాలన్నారు. 30 సంవత్సరములు వయస్సు పైబడిన వారందరికీ



అధిక రక్తపోటు, షుగర్ పరీక్షలు చేసి నిర్ధారణ అయిన వారందరికీ ఉచితంగా ప్రభుత్వ సరఫరా చేసే మందులు అందజేసి వాడుకునేలా చూడాలన్నారు. తీవ్ర పోషక ఆహార లోపం కలిగి ఉన్న పిల్లలను, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహార పునరావాస జిల్లా కేంద్రానికి పంపించాలన్నారు. అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవం మే 28 జరగనున్నందున పి ఓ డి టి డాక్టర్ ఉమాశ్రీ రెడ్డి మాట్లాడుతూ కౌమారదశ పిల్లలకి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలన్నారు. కౌమార దశలో ఆడపిల్లలకు శారీరకమార్పులు జరిగి రుథచక్రం మొదలవుతుంది కాబట్టి వ్యక్తిగత పరిశుభ్రత గురించి వాళ్ళకి అవగాహన కలిగిస్తూ రుతుస్రావసమయంలో కనీసం రోజుకు రెండుసార్లు ప్యాడ్ లను మార్చుకోవాలని, శక్తినిచ్చే ఆహార పదార్థాలు తీసుకోవాలని, కాల్షియం అధికంగా ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని బహిష్టులను వాయిదా వేయడం కోసం తరచూ మాత్రలు వాడకూడదని దానివల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుందని, వాడిన శానిటరీ ప్యాడ్ లను పాత పేపర్లో చుట్టి బయటకి కనబడకుండా పారవేయాలని మరియు వాటిని కాల్చి వేయడము లేదా భూమిలో పాతి పెట్టడం చేసుకోవాలి కానీ మరుగుదొడ్డిలో వేయకూడదని అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓ డిటిటి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి , డి ఐ ఓ డాక్టర్ సాజిద, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా , డి ఎం ఓ డాక్టర్ శైలేంద్ర,డిపిహెచ్ఎన్ఓ విమల,డీసీఎం రవిందర్రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలమహిళా సూపర్వైజర్లు లు అందరూ పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా

## - దేశ చరిత్రలోనే ఓ రికార్డు - ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది

## - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**సూర్య కరీంనగర్**

విద్యుత్ కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్పీడీసీఎల్ పరిధిలోని కరీంనగర్ సర్కిల్ చెంజర్ల సెక్షన్ లో పనిచేస్తున్న జోగు నరేష్ విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వారి భార్య సుష్మకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు, కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల





కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా తో పాటు, కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచన, నిబ్బద్దత, కార్యాచరణకు అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భాంగా గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్పీడీసీఎల్ సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్ శాఖ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి . సదర్ లాల్ , వి . తిరుపతి రెడ్డి , టి . మధుసూదన్ , బ్యాంకు ఉన్నతాధికారులు సర్వేశ్ రంజన్ , కె . భాస్కర్ రావు , డి . అపర్ణ రెడ్డి పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా శిబిరం క్రీడా నైపుణ్యానికి బాసట

**సూర్య, సెంటినరీ కాలనీ**

వేసవి శిక్షణా శిబిరం క్రీడా నైపుణ్యానికి బాసట అని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ ఎస్వోటు జిఎం బి.వి. సత్య నారాయణ అన్నారు. గత 25 రోజులుగా రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ ఎస్వోటు జిఎం బి.వి.సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు, ఔత్సాహిక క్రీడాకారులందరికి క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరంలో సెలవులలో బాల బాలికలకు 25 రోజుల పాటు క్రీడా అంశాల మీద శిక్షణ శిబిరం నిర్వహించడం ద్వారా వారిలో మానసిక పరిపక్వతకు ఎదుగుదలకు, జీవితంలో



సాదించాలనే తపన పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబరిచి ప్రతి ఒక్కరిలో గెలుపొందలనే ఆకాంక్ష , పోటీతత్వం, తపన క్రమశిక్షణ అలవర్చుతుందని తెలిపారు. గతంలో వేసవి సెలవులలో వివిధ ఊర్లకు, గ్రామాలకు వెళ్లడం అక్కడ కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడం సరదాగా గడపడం జరిగేదని కానీ నేటి సమాజంలో ఇప్పుడున్న వాతావరణంలో సెల్ ఫోన్, టీవీలు చూడటం వలన పిల్లలలో క్రీడాలపై ఆసక్తి తగ్గి మానసికంగా తమ విలువైన జీవితాన్ని ఎంతో కోల్పోతున్నారని కావున ఎదిగే పిల్లలు తమ సమయం కొంత క్రీడలపై ఆసక్తి కనబరచడం వలన అవి మన భావి భారత జీవితానికి బాటలు వేయటకు ఎంతో దోహదపడగలవని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఫుట్ బాల్, వాలీ బాల్, హాకీ, విలువిద్య తదితర క్రీడాంశాలములలో శిక్షకుల చేత 85 మందికి శిక్షణ ఇప్పించడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, సమ్మయ్య, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, క్రీడల సమన్వయకర్త కే.వెంకట నరసింహా రెడ్డి, సీనియర్ క్రీడాకారులు జవ్వాజి అంజి, గంధం శ్రీనివాస్, సదానందం, శిక్షకులు ముఖేష్ కుమార్, అగ్గి నాగరాజు, రవి, తో పాటు ఇతర విభాగాల అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మాటను నిలుపుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## - పిడుగుపాటుకు గురైన జోడేద్దుల మృతుకి 64వేల నష్టపరిహారం

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి వీరమల్లయ్య అనే రైతుకు చెందిన రెండు ఎడ్లు రెండు రోజుల క్రితం పిడుగు పడడంతో మృతి చెందాయి. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాదులో ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్నారు. వెంటనే ఫోన్ ద్వారా బాధిత రైతు దేశెట్టి వీరమల్లయ్య తో ఫోనులో మాట్లాడారు. బాధిత రైతుకు గా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి పరిహారం అందజేయడానికి చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అనుపమ కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంఘటన స్థలానికి వెళ్లిన తాసిల్దార్ అనుపమ నివేదికను తయారుచేసి పంపించారు. ఈమెరకు రూ. 64 వేల రూపాయల పరిహారం మంజూరు కాగా సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా బాధితుడు వీర మల్లయ్య ఇంటికి వెళ్లి పరిహారం చెక్కును అందజేశారు. పిడుగుపాటుతో ఎడ్లు మరణించి నష్టపోయిన తనకు భరోసా ఇచ్చి, ఇచ్చిన హామీ మేరకు పరిహారం చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాధిత రైతు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, వేముల భాస్కర్, వంగల శ్రీనివాస్, పానుగంటి సత్యం, మండల తహసీల్దార్త అనుపమ తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్‌లో ముగిసిన సమ్మర్ కంప్యూటర్ శిక్షణ

**సూర్య బోయినపల్లి..**

మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు కంప్యూటర్ శిక్షణ సోమవారం ముగిసింది . ఈ శిబిరంలో విద్యార్థులు కంప్యూటర్ బేసిక్స్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్‌లు, ప్రాథమిక కోడింగ్ సాంకేతికతలపై శిక్షణ పొందారు. ఈ ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేసి ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులు గ్రామాలలో ఎంతగానో ఉపయోగపడినాయని, కంప్యూటర్ శిక్షణ పై గ్రామీణ ప్రజలు ఎంతగానో ఆసక్తి చూపుతు ఈ క్యాంపు లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఇలాంటి సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తూ, గ్రామీణ ప్రజలను అన్ని రంగాలలో చైతన్యం పరిచేందుకు ముందుకు రావడం, దీనిని ఆయా గ్రామాల ప్రజలు స్వాగతించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మల్లేశం, ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ మహేందర్,పిడి ప్రభాకర్ కోఆర్డినేటర్ శైలజా, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర దృఢత్వానికి తోడ్పడుతాయి

## - మందమర్రి జిఎం జి.దేవేందర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర దృఢత్వానికి తోడ్పడుతాయని మందమర్రి ఏరియా జిఎం జి.దేవేందర్ అన్నారు. మందమరి ఏరియాలోని సి.ఈ.ఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నెల రోజుల పాటు నిర్వహించుకున్న డబ్ల్యుపిఎస్ అండ్ జీఏ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం మందమర్రి , బెల్లంపల్లి, సోమగూడెం, రామకృష్ణాపూర్, స్టేడియాలలో వాలీబాల్ అథ్లెటిక్స్ ఫుట్ బాల్ వంటి క్రీడలలో నిష్ణాతులైన కోచులను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి మందమరి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ హాజరై విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర దృఢత్వానికి కూడా తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, స్పోర్ట్స్ గౌరవ సెక్రటరీ కార్తీక్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శివ, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ శ్రీనివాస్,గ్రౌండ్ ఇంచార్జి తిరుపతి, మరియు కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.



# రామగుండం సీపీ పేరుతో ఫేక్ ఫేస్బుక్ అకౌంట్

## -సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి -పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**

సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త మోసాలకు దారులు వెతుకుతున్నారు. ఫేస్బుక్, వాట్సాప్ డీపీగా పోలీస్ ఉన్నతాధికారుల ఫోటోలను పెట్టుకుని, ఆ నంబర్ల నుంచి పలువురికి వాట్సాప్ వాయిస్ కాల్స్ చేస్తున్నారనే సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. ఏకంగా సైబర్ నేరగాళ్లు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా పేరు పై ఫేస్బుక్ ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి మోసలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు వెలువడుతున్నాయి. ఫేక్ ఫేసుబుక్, వాట్సాప్, అకౌంట్ క్రియేట్ చేసి ఫ్రెండ్ రిక్వెస్ట్ లను అక్సెప్ట్ చేసి వారిని డబ్బులు అడగడం, అధికారి ఫ్రెండ్, బంధువులు ఆర్మీ అధికారి ట్రాన్స్ఫర్




కావడం వలన ఇంటికి సంబందించిన సామాన్లు తక్కువ ధరకు అమ్మడం జరుగుతుంది అని, పుట్టినరోజు సందర్భంగా బహుమతులు పంపించే విధంగా చాట్ చేయడం వంటి వాటి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. పోలీస్ అధికారి ప్రొఫైల్ ఫోటో చూసి వారే చాట్ చేస్తున్నారో అని నమ్మి మోసపోవద్దని, ఎవరూ కూడా పోలీసుల అకౌంట్లకు డబ్బులు పంపొద్దని ప్రకటించారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ పెట్రేగిపోతున్నారని, కొంత కాలం క్రితం దీనికి సామాన్యులే బాధితులుగా ఉండేవారిని, ఇప్పుడు ప్రముఖులు, పోలీస్ అధికారుల పేరుమీద నకిలీ అకౌంట్లను తెరిచి వారే మాట్లాడుతున్నట్టు అవతల వారిని నమ్మించి డబ్బు అవసరం ఉన్నట్టు మాట్లాడి మోసాలకు పాటుపడుతున్న తెలిపారు. పోలీసు అధికారులు ఎవ్వరూ కూడా తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లను యాక్సెప్ట్ చేయడం, చాటింగ్ చేయడం జరగదని, ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకూడదని సీపీ కోరారు.

## కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ పై దాడి ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుమల్ల చంద్రమౌళి.

**సూర్య కొత్తపల్లి......**



తెలంగాణ మాజీ ఐటీ రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు క్యాంపు కార్యాలయం సిరిసిల్లలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ దాడి ప్రజాస్వామికమని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు బి. ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలపై దాడులు తీవ్రమవుతున్నాయని ఇది ప్రజాస్వామికమైన చర్య ఆని దుయ్యబట్టారు. దాడులతో ఎవరిని బెదిరించలేరని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని హితవు పలికారు.

## నిబంధనల కు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

**సూర్య కొత్తపల్లి**

నిబంధనలకు విరుద్ధంగా విద్యాశాఖ సూచనలను తుంగ లో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై తక్షణమే ప్రభుత్వం విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పేద మధ్యతరగతి వర్గాలకు విద్య ను అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు.విద్యా హక్కు చట్టం ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఆయన వెంట వేణు,గణేష్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై ప్రచార వాహనాలు ప్రారంభం

**సూర్య కరీంనగర్**

జిల్లాలో సుమారు 3000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయడమే లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఊరురా ప్రచారం చేసేందుకు వాహనాలను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని అన్నారు. మూడేళ్ల పాటు కష్టపడితే 30 సంవత్సరాల పాటు రైతులకు నికర ఆదాయం వస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున ఈ సాగుకు సబ్సిడీ కూడా ఉందని తెలిపారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై జిల్లాలో నెలరోజుల పాటు విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ నిర్వాహకులు ప్రతిక్ పట్నాయక్ పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య చందుర్తి**




బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి గౌరవ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బిబండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైనా రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట గ్రామం లో భూతు అధ్యక్షులు బందెల వెంకటేష్లి ఆధ్వర్యంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసారు. సిసి నిర్మాణానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు లిరెడ్డబోయిన గోపి, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ వికాస్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణలి, ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మడిపెల్లి రాజిరెడ్డి, కముటం శ్రీను, దూమల కరుణాకర్, దూమల నరేష్, ఈగ శ్రీధర్,సూత్రం సాగర్, ప్రభాకర్ దినేష్,భూమయ్య, అక్షయ్, అజయ్, శెంకర్, బీజేపీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పట్టుదలతో విద్యను అభ్యసించాలి

### - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసిస్తే సాధించలేనిది ఏమీ లేదని ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మంచి కొలువుల్లో కొనసాగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇటీవల ప్రకటించిన ఎంసెట్ 2025 ఫలితాలో మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో స్టేట్ ఫ్రిస్ట్ ర్యాంక్ సాధించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలానికి చెందిన కుర్మ అక్షయ నుతెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు అక్షయను సోమవారం ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ఉన్నత విద్యా మండలి ప్రకటించిన ఈసెట్ ఫలితాల్లో మైనింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామానికి చెందిన కుర్మ అక్షయను ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష మరియు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్,డీసీపీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని కష్టపడి చదవాలని సూచించారు. ఉన్నత విద్య చదివేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కురుమ అనిల్ కుమార్ మరియు లావణ్యలు ఒక సాధారణ మేస్త్రి కుటుంబానికి చెందిన వారు. తమ బిడ్డను ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్దుతూ, రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంక్ సాధించేటట్లు చేయడం గ్రామానికి, మండలానికి, జిల్లాకి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య పటేల్, బర్ల శ్రీనివాస్,పి.ఆర్. ఫౌండేషన్ ఫర్ సొసైటీ వెల్నెస్ అండ్ ఎంపవర్మెంట్ ప్రతినిధులు పోనంపల్లి రవి, కాటపల్లి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్,బాంక్ మల్లేష్లి లు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో అక్షయ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గ్రామానికి, జిల్లాకి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రతినిధులు ఆకాంక్షించారు.



## రూ.25 కోట్ల తో హైవే సర్వీస్ రోడ్ల విస్తరణ పనులు

### - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఫోర్ లైన్ హైవే కు సంబంధించిన సర్వీస్ రోడ్ల విస్తరణ పనులు దాదాపు రూ.25 కోట్లతో చేపట్టడం జరుగుతున్న స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం హైవే లో చేపట్టిన సర్వీస్ రోడ్డు విస్తరణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నగర రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ, సింగరేణి, మున్సిపల్ అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అత్యుత్తమ నాణ్యతతో, నిర్దేశిత కాలపట్టికలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫోర్ లైన్ హైవే అనేది స్థానిక ప్రజలకు మాత్రమే సంబంధించింది కాదని, పారిశ్రామిక అవసరాలకూ కీలకం అని చెప్పుకొచ్చారు. ట్రాఫిక్ భద్రత, వాహనదారుల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్ల విస్తరణ ఎంతో అవసరమని, ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అన్నారు. రామగుండం నియోజకవర్గ ప్రజలు తన అభివృద్ధి పనులను హర్షంగా స్వీకరిస్తున్నారని, ప్రజా సహకారంతో రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని హామీ ఇచ్చారు.

## ఇబ్రహీంపట్నం క్రికెట్ లీగ్ టోర్నమెంట్లో ఫైనల్ చేరిన గని 11 స్టార్ మేడిపల్లి

**సూర్య ఇబ్రహీంపట్నం**



జగిత్యాల ఇబ్రహీంపట్నం మే 27 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో గత నెలలో ఐసిఎల్ టోర్నమెంట్ ప్రారంభం కాగా అందులో పది టీములతో బరిలోకి దిగడం తో ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రికెట్ సభ్యులు పూర్తిస్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఈ టోర్నమెంట్లో భాగంగా యువతకు మంచి క్రీడా ప్రోత్సాహం పాటు చాలా మంది క్రికెట్ ప్లేయర్ మంచి అవకాశం లభించింది అని చెప్పుకోవచ్చు. గని 11 స్టార్ట్ ఫైనల్ కు చేరింది. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి %మీూఖ% కేక్ హౌస్ సంతోష్ మాట్లాడుతూ మా మండలంలో ఐసీఎల్ టోర్నమెంట్ నిర్వహించాం చాలా మంది క్రీడాకారులకి మంచి అవకాశం లభించింది. యువత చెడు అలవాట్లు దూరంగా ఉండటం, మంచి మార్గంలో ముందుకు వెళ్లడం వల్ల క్రీడల పట్ల దృష్టి సరిచడం చాలా సంతోషకరం , క్రీడాకారులు మంచి స్నేహ భావం కలుగుతుంది అని తెలిపారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్య

**సూర్య- పెద్దపెల్లి రూరల్**

పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కలవేన రాజు (36) ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తుంటాడు. ఉదయం ఇంటి నుండి వెళ్లిపోయి పెద్దపల్లి చెరువు కట్ట వద్ద పురుగుమందు తాగి కుటుంబ సోదరునికి, స్నేహితులకు ఫోన్ చేశాడు. వెంటనే సంఘటన స్థలానికి వెళ్లగా అక్కడే పడి ఉన్నాడు. అంబులెన్స్ ద్వారా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఆత్మహత్య గల కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

## -పోత్గల్ వాసి వైద్యానికి రూ. రెండు లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం అందించిన కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.మొత్తం 182 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 36, ఎస్డీసీకి 12, డీఆర్డీఓ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్కు తొమ్మిది చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 6, జిల్లా ఉపాధి కల్పన అధికారి, నీటి పారుదల శాఖ కు 5



చొప్పున, జిల్లా సంక్షేమ అధికారికి 4, వ్యవసాయ శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారి, ఏడీ టెక్స్టైల్స్, సబ్ రిజిస్టర్, ఏడీ ఎస్ఎల్ఏ కు రెండు చొప్పున తదితర శాఖలకు దరఖాస్తులు వచ్చాయి.

**- వైద్యానికి రూ. రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్**

ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. సాయం అందించాలని శ్రీనివాస్ భార్య శంకరవ్వ కలెక్టర్ కు విన్నవించారు. దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్పందించి, శ్రీనివాస్ వైద్యానికి రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. వైద్యానికి సహాయం అందించిన కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## సింగరేణి లో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిది

### - జిఎం కొలిపాక నాగేశ్వరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి లో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 05 గురికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను సోమవారం జి.ఎం. కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ సింగరేణి సంస్థలో ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేస్తూ, అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సీనియర్ ఉద్యోగుల దగ్గర పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో పదోన్నతులు పొందుతూ, కుటుంబంతో పాటు సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, డివై.పి.ఎం.వి.సునీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లి ఆటో యూనియన్ నూతన కార్యవర్గం..

### - అధ్యక్షుడిగా జనగాం లక్ష్మణ్..

**.సూర్య బోయినపల్లి..**

వెంకట్రావుపల్లి శ్రీ రేణుక మాత ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జనగం లక్ష్మణ్ , ఉపాధ్యక్షుడు బిగుల పరుశు రాం , క్యాషియర్ ముత్యం రాంబాబు , ప్రధాన కార్యదర్శి సావనపల్లి నారాయణ , ప్రధాన సలహాదారుడు, ఇల్లందుల బాలయ్య , కత్తెరపాక శంకరయ్య , కార్యదర్శి ఇల్లందుల ప్రభాకర్ , కోశాధికారి జంగిటి బాలయ్య, సోషల్ మీడియా నిర్వాహకులు వర్కోలు మల్లేశం , సలహాదారులు మరాఠి తిరుపతి , తిమ్మడోయ్ శ్రీనివాస్ , మరాటి రాజయ్య కార్యవర్గ సభ్యులు కొండ శ్రీనివాస్ ,నల్లాల రమేష్, కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి రాజు , ఎగుర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.



## ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ

**సూర్య కోరుట్ల రూరల్**

పట్టణంలోని ఐలాపూర్ రోడ్ రైల్వే బ్రిడ్జి పైన ఎస్పీ విశ్వకుమార్ ఆదేశాల మేరకు సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై రామచందర్ వాహనాలు తనిఖీ నిర్వహించారు వాహనాలకు సంబంధించిన పత్రాలను క్షుప్తంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్సై రామచంద్ర మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యమం సేవించి వాహనాలు నడపరాదని డ్రైవింగ్ లైసెన్స్ వాహనాల పత్రాలు లేకుండా వాహనాలు నడప రాదని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పుల సిబ్బంది రాజేష్, అశోక్, రాజు, నాయక్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**సూర్య కోరుట్ల రూరల్**

పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పక్క వద్ద ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశిల మేరకు సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై రామచ ందర్ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు భారీగా పెరిగాయని నకిలీ యాపుల తో సైబర్ నేరగాళ్లు అమాయకులను ఎంచుకొని వారి బ్యాంకులలో ఉన్న ఖాతాలను పరిశీలించి వారికి మీ బ్యాంకులో మీ బ్యాంక్ ఖాతాలో వెయ్యి రూపాయలు లేదా పది వెయిలుగాని జమ అయ్యాయని అబద్దాలతో నమ్మబలికి వారు మెసేజ్లను మా యొక్క ప్రజలకు పంపుతున్నారని అలాంటి వాటిని,క్లిక్ చేసినచో ఖాతాలో ఉన్న డబ్బులు అదృశ్యం అవుతాయని, ఇలాంటి మోసాలను ఈ మధ్యకాలంలో మనం చూస్తున్నామని ప్రజలు సైబర్ నేరాల వలలో పడకుండా తీరని నెంబర్ల తో ఫోన్ కాల్ దీపకూడదని మెసేజ్ లను క్లిక్ చేయకూడదని, ఎస్సై రామచందర్ ప్రజలకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజేష్, అశోక్, రాజు నాయక్ లు పాల్గొన్నారు.

## జూన్ 3న ఆధార్ వివరాలు, బయోమెట్రిక్ అప్డేట్ కోసం మెగా క్యాంప్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆధార్ కార్డులో వివరాలు, బయోమెట్రిక్ అప్డేట్ కోసం జూన్ 3వ తేదీన పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ నందు మెగా క్యాంపును ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ మానటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వివరాలు బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం స్కూల్స్ స్టార్ట్ చేశాక క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్రా, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఈడిఎం కవిత , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తండ్రిని చంపిన తనయుడు అరెస్ట్,రిమాండ్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి తండాలో తండ్రి ఫకీరను గొడ్డలితో నరికి చంపిన తనయుడు దేవసోత్ ప్రకాష్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ తెలిపిపారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరులకు ఏర్పాటు చేసిన సమావేశం ఆయన వివరాలు వెల్లడించారు. మండలంలోని అయ్యపల్లి తండాకు చెందిన పకీరా 47 కొన్ని రోజుల నుండి రెండో పెళ్లి చేసుకుంటానని కుటుంబ సభ్యులకు తెలుపగా తండ్రి ఫకీరా రెండో పెళ్లి చేసుకో వడం ఇష్టం లేని కొడుకు ప్రకాష్ తండ్రి ఫకీరాను ఈనెల 24 శనవారం రాత్రి క్షణికావేశంతో తండ్రిని గొడ్డలితో నరికి హత్య చేసినట్లు తెలిపారు.నిందితుని అదుపులోకి తీసుకొని హత్యకు ఉపయోగించిన గొడ్డలిని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరుచనునట్లు సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోబిషనరీ ఎస్సై రాఘవేంద్ర,ఏఎస్ఐ ప్రకాష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మాటను నిలుపుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### - పిడుగుపాటుకు గురైన జోడేద్దుల మృతుకి 64వేల నష్టపరిహారం

**సూర్య గంగాధర**

గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి వీరమల్లయ్య అనే రైతుకు చెందిన రెండు ఎడ్లు రెండు రోజుల క్రితం పిడుగు పడడంతో మృతి చెందాయి. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హైదరాబాదులో ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్నారు. వెంటనే ఫోన్ ద్వారా బాధిత రైతు దేశెట్టి వీరమల్లయ్య తో ఫోనులో మాట్లాడారు. బాధిత రైతుకు గా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు.సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి పరిహారం అందజేయడానికి చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అనుపమ కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంఘటన స్థలానికి వెళ్లిన తాసిల్దార్ అనుపమ నివేదికను తయారుచేసి పంపించారు. ఈమెరకు రూ. 64 వేల రూపాయల పరిహారం మంజూరు కాగా సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా బాధితుడు వీర మల్లయ్య ఇంటికి వెళ్లి పరిహారం చెక్కును అందజేశారు.పిడుగుపాటుతో ఎడ్లు మరణించి నష్టపోయిన తనకు భరోసా ఇచ్చి, ఇచ్చిన హామీ మేరకు పరిహారం చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాధిత రైతు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, వేముల భాస్కర్, వంగల శ్రీనివాస్, పానుగంటి సత్యం, మండల తహసీల్దార్త అనుపమ తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్‌లో ముగిసిన సమ్మర్ కంప్యూటర్ శిక్షణ

**సూర్య బోయినపల్లి..**

మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు కంప్యూటర్ శిక్షణ సోమవారం ముగిసింది . ఈ శిబిరంలో విద్యార్థులు కంప్యూటర్ బేసిక్స్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్లు, ప్రాథమిక కోడింగ్ సాంకేతికతలపై శిక్షణ పొందారు.ఈ ముగింపు సందర్భంగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను అందజేసి ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులు గ్రామాలలో ఎంతగానో ఉపయోగపడినాయని, కంప్యూటర్ శిక్షణ పై గ్రామీణ ప్రజలు ఎంతగానో ఆసక్తి చూపుతు ఈ క్యాంపు లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఇలాంటి సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తూ, గ్రామీణ ప్రజలను అన్ని రంగాలలో చైతన్యం పరిచేందుకు ముందుకు రావడం, దీనిని ఆయా గ్రామాల ప్రజలు స్వాగతించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మల్లేశం, ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ మహేందర్,పిడి ప్రభాకర్ కోఆర్డినేటర్ శైలజా, తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ ఇన్సూరెన్స్ కుటుంబానికి 'శ్రీరామ్' రక్ష

### - శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి శేఖర్ , ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతి కుటుంబానికి ఆపదలో శ్రీరామ్ రక్ష గా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండి శేఖర్ , ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద ఇన్సూరెన్స్ ఏజెంట్లకు హెల్మెట్లు అందించారు. అనంతరం హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలతో పెద్దపల్లి కమాన్ వద్ద గల ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ పొంది వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తుందని, సంపాదించే వ్యక్తి ఏ కారణం చేతనైనా చనిపోతే కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే కుటుంబం వీధిన




వదకుండా ఆర్థికంగా కాపాడుతుందన్నారు. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత కోసం తప్పని సరి ఇన్సూరెన్స్ చేయించు కోవాలని, ఇన్స్యూ రెన్స్ ప్రమాదం జరగకుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ, బోనస్ తో కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు. ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాదని, ఆరోగ్యం ఉన్నవారికి కూడా ప్రమాదాలు పొంచి ఉంటాయని, ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పై అవగాహన పెంచుకొని ఇన్సూరెన్స్ చేయించు కోవాలన్నారు. అది భవిష్యత్ తరాలకు ఉపయో గపడుతుందని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రజలను పొదుపు చేసుకునే విధంగా ప్రోత్సహి స్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఈ డి శ్రీనివాస్ రెడ్డి, డి జి ఎం లు సతీష్, సురేష్, ఆర్ ఎం వెంకటరాజం, బ్రాంచ్ మేనేజర్ సందనవేని మహేందర్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్స్ బుర్ర అఖిల్, మల్లెత్తుల శ్రీనివాస్, ఎలబోయిన మహేష్, నూనె ప్రశాంత్, డెవలప్మెంట్ ఆఫీసర్ లు బాలే శివప్రసాద్, ఏజెంట్ లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, పాల్గొన్నారు.

### సింగరేణి ఏకపక్షంగా విడుదల చేసిన

## బదిలీ సర్క్యులర్ ను రద్దు చేయాలి

### -జిఎల్ బికెఎస్(ఐఎఫ్టీయూ) వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఏకపక్షంగా విడు దల చేసిన బదిలీ సర్క్యులర్ ను రద్దు చేయాలని జిఎల్ బికెఎస్ (ఐఎఫ్టీయూ) వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. ఆర్జీ-2 డివిజన్ గోదావరి లోయ



బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్టీయూ) యూనియన్ ఆఫీస్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ మాట్లాడుతూ, సింగరేణి కంపెనీ ఇటీవల ఏకపక్షంగా విడుదల చేసిన నూతన బదిలీ సర్క్యులర్ ను రద్దు చేయాలని, ఇందులో ఉన్నటువంటి నిబంధనలు ఒక కార్మికుడు తనకున్న ఇబ్బందులతో యాజమాన్యానికి దరఖాస్తు చేసుకొని ఒక బావి నుంచి మరో బావికి ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి దరఖాస్తు చేసుకుంటే కనీసం నాలుగు సంవత్సరాలు కంపెనీ సర్వీస్ ఉండాలనేటువంటి నిబంధన అదే విధంగా కార్మికుల అండర్స్టాండింగ్ తో చేసుకుంటున్న మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు నాలుగు సంవత్సరాలు పెట్టిన నిబంధనలు తొలగించాలని, పాత విధానం పాత సాంప్రదాయాన్ని కొనసాగించాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను సంప్రదించకుండా సరాసరిన సర్క్యులర్లు జారీ చేసి కార్మికుల మనోభావాలపై దెబ్బ కొట్టే ప్రయత్నం సింగరేణి యాజమాన్యం చేయకూడదు కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారంగా సింగరేణి యాజమాన్యం గుర్తించిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలతో మాట్లాడి చర్చించి ఫైనల్ చేసి అధికారులకు విడుదల చేయాల్సిన అవసరం ఉంది కనుక వెంటనే ఆలోచించి ఈ నూతన బదిలీ సర్క్యులర్ ను రద్దు చేయాల్సిందిగా మరోసారి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బి.అశోక్, ఈ.నరేష్, ములకల లింగన్న, దుర్గం చంద్రన్న, దుర్గం పోచయ్య, కే.బాబు, సంజీవ్, జి.వినోద్, ఎస్.నాగరాజు, ఈ.ప్రకాష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## నూతన బోర్ మోటార్ ను అందచేసిన మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో నీ కాలనీ వాసులు మంచినీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్యని బోర్ మోటార్ కావాలని అడగగానే కొనివ్వడం జరిగింది. మానవత దృక్పథంతో సానుకూలంగా స్పందించి పదవి ఉన్నా లేకున్నా గ్రామ సేవే నా



లక్ష్యం అని లావణ్య అన్నారు. మాజీ సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా అలాగే నాకు పదవి ఉన్నా లేకున్నా, నేను గ్రామ సేవ చేయడంలో ముందు ఉంటానని అన్నారు. ముందు ముందు గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్, కొత్తపల్లి మండలంలోని గ్రామాల్లో బెల్టు షాపులు నడపకూడదు

### - కరీంనగర్ రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్, కొత్తపల్లి మండలంలోని గ్రామాల్లో ఇకనుండి బెల్టు షాపులు నడపకూడదని నిర్వాహకు లను కరీంనగర్ రూరల్ సిఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం



కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి కరీంనగర్, కొత్తపల్లి మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాప్ నడుపుతున్న వ్యక్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులు 24 గంటలు తెరిచి ఉండడం వల్లన గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మడం వలన గ్రామాలలోని యువత జీవితాలు నాశనమవు తున్నాయని, కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కొంతమంది యువకులు త్రాగి బైకులు నడపడం వలన చాలా రోడ్డు యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, కొంతమంది యువకులు మద్యంతో పాటు, గంజాయి త్రాగడానికి అలవాటు పది తమ తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ప్రతి గ్రామంలోని యువత మంచిగా చదువుకొని కరీంనగర్ జిల్లాలో రూరల్ కొత్తపల్లి మండలాలు చెందిన విద్యార్థులు అన్ని విభాగంలో ముందుండి జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని విద్యార్థులను కోరడమైనది. ఇది జరగాలంటే గ్రామాలలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలంటే గ్రామాలలో వైన్ షాపులు నడవద్దని, దీనికి ప్రజలు ప్రజలందరూ ఐక్యమత్యంతో ఉండాలని తెలపడం జరిగింది. ఇక నుండి ఎవరైనా బెల్ట్ షాపులో నడిపినట్లు అయితే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటాము ఎంతటి వారి పైన వదిలిపెట్టబోము అని దీనికి ప్రజలు సహకారం, మీడియా సహకారం అవసరమని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సుమారు 100 మంది బెల్ట్ షాప్ నడిపే వారు హజరైనారు. ఇట్టి కార్యక్రమములో కొత్తపల్లి సబ్- ఇన్స్పెక్టర్ సాంబమూర్తి,కరీంనగర్ రూరల్ పి.యస్. సబ్-ఇన్స్పెక్టర్ పి.లక్ష్మ రెడ్డి పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్య

**సూర్య- పెద్దపెల్లి రూరల్**

పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కలవేన రాజు (36) ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తుంటాడు. ఉదయం ఇంటి నుండి వెళ్లిపోయి పెద్దపల్లి చెరువు కట్ట వద్ద పురుగుమందు తాగి కుటుంబ సోదరునికి,



స్నేహితులకు ఫోన్ చేశాడు. వెంటనే సంఘటన స్థలానికి వెళ్లగా అక్కడే పడి ఉన్నాడు. అంబులెన్స్ ద్వారా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఆత్మహత్య గల కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బోర్ సాంక్షన్ కు కృషి చేసిన కొమ్మిడి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం నర్సింగాపూర్ గౌడ కులస్తులు బోర్ కావాలని కొమ్మిడి రాకేష్ రెడ్డి కి చెప్పగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో మాట్లాడి బోర్ శాంక్షన్ చేపించారు. ఈ సందర్భంగా



వొడితల ప్రణవ్, కొమ్మిడి రాకేష్ రెడ్డి లకు సీనియర్ నాయకులకు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలకు గౌడ కులస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్లకై మార్కింగ్

**సూర్య, వేములవాడ**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మ్మ ఇండ్ల భాగంగా తిప్పా పురం 8వ వార్డులో మార్కింగ్ ఇచ్చి ముగ్గు వేశారు. ఈ కార్యక్రమంలో పిడి శేఖర్ రెడ్డి, డీవై ఈఈ, ఖాజా మోహినిద్దీన్, ఏఈ



సౌజన్య, పంచాయతీ సెక్రెటరీ రాకేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాగుల విష్ణు ప్రసాద్, లబ్ధిదారులు నరాల మంజుల, నరాల రేణుక పాల్గొన్నారు.

## 60 మంది మహిళలకు కుట్టు మిషన్ లు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలు స్వయం సమృద్ధిలో ముందుకు రావాలని సామాజిక కార్యకర్త రేండ్ల శారద అన్నారు. రామగిరి మండలంలోని కలవచర్ల



గ్రామపంచాయతీ పరిధిలోని కురుమ పల్లె ,పెద్ద పోచమ్మ వాడలో ఆర్ ఎస్ కె ఆపన్న హస్తం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మానికి సామాజిక కార్యకర్త రేండ్ల శారద కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ కే ఆపన్న హస్తం ద్వారా ఉచిత కుట్టు శిక్షణ పొందుతున్న 6వ బ్యాచ్, 7వ బ్యాచ్ సంబంధించిన 60 మంది మహిళలకు సుమారు 80 వేల విలువగల కుట్టుమిషన్లను అందజేశారు. పూర్తిస్థాయిలో శిక్షణ ముగించుకున్న మహిళలకు లక్ష రూపాయలతో కుట్టు మిషన్ కిట్లను అందజేయనున్నట్లు ఆమె మహిళలకు భరోసా ఇచ్చారు.

## పిస్టల్ షూటింగ్‌లో రాణిస్తున్న మేఘన

### -అభినందించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని**

ఆల్ ఇండియా ఇంటర్ యూనివ ర్సిటీ స్థాయిలో నిర్వహించిన పిస్టల్ షూటింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన ఏసీపీ సాదుల సారంగపాణి కుమార్తె మేఘన సోమ వారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్



కిషోర్ ఝా ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీ ఆమెను ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ లో ఏసీపీ గా విధులు నిర్వహిస్తున్న సారంగపాణి కుమార్తె మేఘన గత కొన్ని సంవత్సరాలుగా పిస్టల్ షూటింగ్‌లో రాణిస్తున్నారు. ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచ కప్-2023 లో బంగారు పతకం, ఆసియా ఛాంపియన్ షిప్-2023 లో వెండి పతకం, ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ దక్షిణ కొరియా లో జరగగా ఇందులో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. 3 జాతీయ ఛాంపియన్‌షిప్ పతకాలు, బహుళ తెలంగాణ రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పతకాలు, జూనియర్ వ్యక్తిగత కాంస్య, జూనియర్ సివిలియన్ కాంస్య, సీనియర్ జట్టు వెండి, ఆల్ ఇండి యా ఇంటర్ యూనివర్సిటీ కాంస్య పతకాలను ఆమె సొంతం చేసుకు న్నారు. విలువిద్యలో జాతీయ స్థాయి పోటీల్లో ఆమె సత్తా చాటారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మేఘన కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు క్రీడల్లో ఉన్న ఆసక్తి ని గమనించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు సైతం తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించడంతో పాటు క్రీడల్లో రాణించేందుకు పూర్తి సహకారం అందించడం సంతోషదాయకమని అన్నారు.